కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 06, మార్చి 2026 | 16 పేజీలు

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" పకడ్బందీగా అమలు చేయాలి

**ఈ నెల 12 వ తేదీన సర్పంచ్, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులకు శిక్షణ : కలెక్టర్ గరిమ అగ్రవాల్**



2లో




# పంచాయితీలలో.. పాత బిల్లుల లొల్లి..

2లో

## అత్యవసరాలకా...? సిబ్బంది వేతనాలకా..? మంత్రి సీతక్క.. కీలక ఆధేశాలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ ఎన్నికలు ఆలస్యంగా జరగడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గ్రామపంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం నుండి రావల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు 245కోట్ల నిధులు విడుదలై ఆయా గ్రామపంచాయితీ ఖాతాలలో జమ అయ్యాయి. వచ్చిన నిధుల కోసం అటు రాష్ట్రంలోను, ఇటు కరీంనగర్ కొత్త జిల్లా వ్యాప్తంగా సుమారు 320 గ్రామపంచాయితీలలో కొత్త సర్పంచ్‌లకు, పాత సర్పంచ్‌లకు వచ్చిన నిధులు గతంలో పంచాయితీ పరిధిలో చేసిన అభివృద్ధి పనులకు విడుదల చేయాలని, ఇప్పటికే చేసిన అప్పులకు వడ్డీలు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి బరించలేని స్థాయిలో ఉన్నామని ఎంతైతే.. గంతాయే.. పాత బిల్లులే మంజూరు చేయాలంటూ మాజీ సర్పంచులు పంచాయితీలలో గొడవలకు దిగడంతో కొత్తగా సర్పంచ్‌లుగా ఎన్నికైన వారు మూడు మాసాలు కావస్తున్న అప్పటికే ఆయా పంచాయితీలలో సమస్యలు పేరుకుపోయి ఉన్నాయి.

### హనుమంతుని గుడిపై
# ఆర్టీసీ అధికారుల దౌర్జన్యం

- అడ్డుకునేందుకు వెళ్లిన హిందుత్వ సంఘాలు
- ఆర్టీసీ సిబ్బందితో కూల్చివేత
- ఆలయానికి ఆటంకం కలిగిస్తే సహించం..
- నిజామాబాద్ ఎంపీ అరవింద్



2లో

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త: మెట్ పల్లి ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గేటు పక్కన కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న ఆర్టీసీ హనుమాన్ ఆలయం ఉంది. రావి చెట్టు కింద ఉన్న హనుమంతుడు ఎండ, వాన, చలిలో ఉండడంతో భక్తుల స్వచ్ఛందంగా పునర్ నిర్మించేందుకు దాతల సాయంతో ముందుకు రావడంతో పక్కన హనుమంతునికి నీడనిచ్చేందుకు చిన్నగా గుడి నిర్మించేందుకు దాతలు ముందుకు వచ్చారు.కాగా గురువారం మెట్ పల్లి డిపో మేనేజర్ సరస్వతి ఆర్టిసి అధికారులు,సిబ్బందితో కలిసి సాయంత్రం వచ్చి సిమెంట్ బ్రిక్ తో నిర్మించిన ఆలయాన్ని కూల్చి వేయించారు.



16లో

# ఎమ్మెల్యే సంజయ్ స్పందించాలి

- కేంద్ర విద్యాలానికి పది ఎకరాల భూమి కేటాయించాలి
- రాజకీయాల స్వాలోభానికి వాడుకోవద్దు
- భూమి కేటాయింపుకై సంవత్సరం నుండి ప్రయత్నిస్తున్నాం
- బిజెపి నాయకురాలు శ్రావణి ఇంటిపై దాడి సరికాదు
- నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్




- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య
- ఉదయం సాయంకాలం తరగతులు టెన్త్ విద్యార్థులకు స్నాక్స్
- విద్యార్థులకు వేకప్ కాల్ చేస్తున్న ఉపాధ్యాయులు
- వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు

6లో

మల్లాపూర్ ప్రభాతవార్త : ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటున్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 13 వరకు పదో తరగతి పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నారు. పబ్లిక్ పరీక్షల కొరకు పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఆయా సబ్జెక్టు టీచర్లు నిర్వహిస్తున్నారు. సిలబస్ పూర్తి 2025 డిసెంబర్లోనే పదవ తరగతి సిలబస్ ఉపాధ్యాయులు కంప్లీట్ చేశారు. జనవరి మాసం నుండి పాఠ్యాంశాలను రివిజన్ చేశారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" పకడ్బందీగా అమలు చేయాలి

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలి

## శాఖలకు నిర్దేశించిన పక్కా ప్రణాళిక, లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలి

## ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు కార్యక్రమాలు

## ఈ నెల 12 వ తేదీన సర్పంచ్, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులకు శిక్షణ కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై జిల్లాలో నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. ప్రతి జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని ఆదేశించారు. మండల అధికారులు తమ పరిధిలోని హౌసింగ్, పీఆర్, ఆర్ అండ్ బీ, సెస్ ఏఈలు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, మండల వైద్యాధికారులు, ఎస్ హెచ్ఓ, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీల్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. . ఈ నెల 12 వ తేదీన జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల వార్డు సభ్యులు, చైర్మెన్లకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై శిక్షణ ఉంటుందని వెల్లడించారు. ఆయా శాఖల పరిధిలో అమలు చేస్తున్న పథకాలు, వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామ సభ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ పరిధిలో చేపట్టనున్న పనులు, యాక్షన్ ప్లాన్, లక్ష్యాల వివరాలు వెల్లడించారు. వివిధ శాఖల షెడ్యూల్, కార్యక్రమాల వివరాలు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కరణ ,పురపాలక, పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అలాగే అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మార్చి 6 వ తేదీ నుండి మార్చి 15 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

### ఆరోగ్యం

వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 వ తేదీ నుండి ఏప్రిల్ 11 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.



### అరైవ్ అలైవ్

హోం శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 వ తేదీ నుండి ఏప్రిల్ 18 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

### సంక్షేమం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు హౌసింగ్ శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 వ తేదీ నుండి ఏప్రిల్ 26 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

### శిశు భద్రత, రక్షణ -డ్రగ్స్‌కు నో చెప్పండి

వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 27 వ తేదీ నుండి మే 2 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

### వ్యవసాయం

వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, ఇంధన శాఖల ఆధ్వర్యంలో మే 4 వ తేదీ నుండి మే 10 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

### విద్య

విద్యాశాఖ ఆధ్వర్యంలో మే 11 వ తేదీ నుండి మే 16 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

### యువజన, క్రీడలు

యువజన వ్యవహారాలు, పర్యాటక, క్రీడా శాఖల ఆధ్వర్యంలో మే 18 వ తేదీ నుండి మే 23 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

### మహిళలు

మహిళా, శిశు అభివృద్ధి శాఖ, సెర్ప్ / మెప్మా ఆధ్వర్యంలో మే 25 వ తేదీ నుండి మే 30 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

### పర్యావరణం

అటవీ, పర్యావరణ, విజ్ఞాన సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీపీవో షరీఫుద్దిన్, జిల్లా వైద్యాధికారి రజిత, హౌసింగ్ పీడీ సాజిద్, డీ టీఓ లక్ష్మణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.




# పంచాయితీ నిధులపై.. పాత బిల్లుల గొడవ..

## అత్యవసరాలకా...? సిబ్బంది వేతనాలకా..?

## మంత్రి సీతక్క.. కీలక ఆధేశాలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ ఎన్నికలు ఆలస్యంగా జరగడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గ్రామపంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం నుండి రావల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు 245కోట్ల నిధులు విడుదలై ఆయా గ్రామపంచాయితీ ఖాతాలలో జమ అయ్యాయి. వచ్చిన నిధుల కోసం అటు రాష్ట్రంలోను, ఇటు కరీంనగర్ కొత్త జిల్లా వ్యాప్తంగా సుమారు 320 గ్రామపంచాయితీలలో కొత్త సర్పంచ్‌లకు, పాత సర్పంచ్‌లకు వచ్చిన నిధులు గతంలో పంచాయితీ పరిధిలో చేసిన అభివృద్ధి పనులకు విడుదల చేయాలని, ఇప్పటికే చేసిన అప్పులకు వడ్డీలు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి బరించలేని స్తాయిలో ఉన్నామని ఎంతైతే.. గంతాయే.. పాత బిల్లులే మంజూరు చేయాలంటూ మాజీ సర్పంచులు పంచాయితీలలో గొడవలకు దిగడంతో కొత్తగా సర్పంచ్‌లుగా ఎన్నికైన వారు మూడు మాసాలు కావస్తున్న అప్పటికే ఆయా పంచాయితీలలో సమస్యలు పేరుకుపోయి ఉన్నాయి. దీనికి తోడు గ్రామాలలో మురికి కాల్వల పరిశుభ్రత, వీధిదీపాలు, రక్షిత మంచినీటి సరఫరాకు మరమ్మత్తులు చేయవల్సి ఉండగా, మరో పక్క గ్రామపంచాయితీలలో పర్మినెంట్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతభత్యాలు లేక వారు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. వచ్చిన నిధులు పిడికేడు.. పంచాయితీలకు కావల్సింది పుట్టేడు.. అని కొత్త సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో చేసిన అభివృద్ధి పనులకు అప్పటి 2023-24, 2024-25 నిధులు వర్తిస్థాయని పాత బిల్లులు చెల్లించండి అంటూ పాత సర్పంచ్‌లు మంత్రుల చుట్టూ, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండగా, ఏకంగా మెదక్ జిల్లాకు చెందిన జిల్లా పంచాయితీ అధికారి 15వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చిన నిధులను గతంలో పాత సర్పంచులు చేసిన అభివృద్ధి పనుల బకాయిలను విడుదల చేయండి అంటూ మెదక్ జిల్లా వ్యాప్తంగా బుధవారం సాయంత్రం ఓ సర్క్యులర్ విడుదల చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఇటు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఒక జిల్లా పంచాయితీ అధికారి జారీ చేసారంటే అది మిగితా జిల్లాలకు సైతం వర్తింపజేస్తుందని పాత సర్పంచులు గగ్గొలు పెడుతున్నారు.

### మంచినీటి దాహం.. దోమల హోరు..

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు కేంద్రం నుండి రావడంతో దాదాపుగా అన్ని గ్రామపంచాయితీలలో పంచాయితీ ఖాతాలలో ఉన్న జనరల్ ఫండ్ నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిదులు పంచాయితీ బ్యాంకు ఖాతాలలో కలకలలాడుతున్నాయి. దీనితో కొత్త.. పాత సర్పంచుల దృష్టితో పాటు పంచాయితీలలో పనిచేస్తున్న సిబ్బంది అందరి దృష్టి ఆ నిధులపైనే ఉంది. ఇది ఇలా ఉండగా, అసలే వేసవి కాలం ప్రారంభమైంది. గ్రామాలలో మంచినీటి సరఫరా అస్తవ్యస్థంగా జరుగుతుంది. అనేక చోట్ల మంచినీటి పైపులు పగిలిపోయి, మరికొన్ని చోట్ల లీకేజిలు, సక్రమంగా సంపులు లేక ప్రజలకు మంచినీరు సక్రమంగా అందడంలేదని అనేక గ్రామాలలో ప్రజలు గగ్గొలు పెడుతున్నారు. దీనికి తోడు ఇంకో నెల రోజుల వరకు గ్రామాలలో దోమల బెడద హోరెత్తిస్తున్నాయి. ఇప్పటికే పలు గ్రామపంచాయితీలలో ఫాగింగ్ మిషన్ల ద్వారా సాయంత్రం పూట పొగ వీధుల్లో విరజిమ్ముతున్నారు. ఇది ఇలా ఉండగా విద్యుత్ దీపాలు సక్రమంగా వెలగడం లేదని గ్రామాలలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న ఉద్యోగులు జీతాలు లేక ఇప్పుడైన ఇస్తారని రేపు రానున్న ఉగాది కొత్త పండుగకు షెడ్ రుచుల పచ్చడి తాగుతామని వారు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. పరిస్థితులు ఇలా దాపరించగా, కొత్త, పాత సర్పంచుల నిధుల విడుదల గొడవ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతునే ఉంది.

### మంత్రి సీతక్క కీలక అధేశాలు..

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయితీలలో 15వ ఆర్థిక సంఘం కింద విడుదలైవచ్చిన నిధులు పంచాయితీ ఖాతాలలో జమకాగా పంచాయితీల్లో బిల్లుల చెల్లింపు వివాదంపై మంత్రి సీతక్క బుధవారం రాత్రి కీలక ఆధేశాలు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం కింద 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను టైడ్ కాంపొనెంట్ ద్వారా 245కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందని, తక్షణమే ఆ నిధులను కొత్త పంచాయితీ పాలకవర్గాలు ఈ నిధులతో ప్రజల కోసం తాగునీరు, పారిశుద్య పనులకు మాత్రమే వినియోగించాలని, గత సర్పంచులకు అవకాశాలు ఉంటే బిల్లులు చెల్లించవచ్చునన్నారు. పంచాయితీలలో అందుబాటులో ఉన్న నిధుల నుండి మల్టిపర్పస్ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి సీతక్క అధేశాలు జారీ చేసారు.

# హనుమంతుని గుడిపై ఆర్టీసీ అధికారుల దౌర్జన్యం

## అడ్డుకునేందుకు వెళ్లిన హిందుత్వ సంఘాలు

## ఆర్టీసీ సిబ్బందితో కూల్చివేత

## ఆలయానికి ఆటంకం కలిగిస్తే సహించం..

## నిజామాబాద్ ఎంపీ అరవింద్

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గేటు పక్కన కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న ఆర్టీసీ హనుమాన్ ఆలయం ఉంది. రావి చెట్టు కింద ఉన్న హనుమంతుడు ఎండ, వాన, చలిలో ఉండడంతో భక్తుల స్వచ్ఛందంగా పునర్ నిర్మించేందుకు దాతల సాయంతో ముందుకు రావడంతో పక్కన హనుమంతునికి నీడనిచ్చేందుకు చిన్నగా గుడి నిర్మించేందుకు దాతలు ముందుకు వచ్చారు.కాగా గురువారం మెట్ పల్లి డిపో మేనేజర్ సరస్వతి ఆర్టిసి అధికారులు,సిబ్బంది తో కలిసి సాయంత్రం వచ్చి సిమెంట్ బ్రిక్ తో నిర్మించిన ఆలయాన్ని కూల్చి వేయించారు. దీంతో హిందుత్వ సంఘాలకు సమాచారం రావడంతో ఆర్ఎస్ఎస్, బిజెపి కౌన్సిలర్లు, నాయకులు, విశ్వ హిందు పరిషత్ నాయకులు, ఆంజనేయ స్వాములు, హిందుత్వవాదులు పెద్ద ఎత్తున చేరుకోవడంతో ఆర్టీసీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఎలాంటి గొడవలు జరగకుండ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఆలయానికి ఆటంకం కలిగించవద్దు నిజామాబాద్ ఎంపీ అరవింద్

ఆర్టీసీ ఆంజనేయ ఆలయానికి ఆటంకం కలిగించద్దని ఆర్టీసీ డిఎం ను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కోరారు. జగిత్యాల జిల్లా పర్యటనలో ఉన్న నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు కార్యకర్తలు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన మెట్పల్లికి తరలివచ్చారు. అనంతరం ఎంపీ ఆర్టీసీ డీఎం తో మాట్లాడుతూ... ఆలయాలను తొలగించడం మీ పని కాదని హితవు పలికారు. ఆర్టీసీ బస్సులెక్కితే కంపులు కొడుతున్నాయని వాటిని ముందు పట్టించుకోవాలని ఆర్టిసి డిఎం పై ఎంపీ అరవింద్ మండిపడ్డారు. ఆర్టీసీ అధికారులు ఆలయానికి ఆటంకాలు కలిగిస్తే సహించేది లేదన్నారు.





# ఎన్టీపీసీలో జాతీయ భద్రతా దినోత్సవం నిర్వహణ

ఎన్టిపిసి ,ప్రభాతవార్త:



ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ కేంద్రాల్లో 55వ జాతీయ భద్రతా దినోత్సవాన్ని గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. ఉద్యోగులు, అనుబంధ సిబ్బంది, భద్రతా దళం సిబ్బంది, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యాలయ భద్రత, ఆరోగ్య పరిరక్షణపై తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు అధిపతి చందన్ కుమార్ సమంతా, రామగుండం, తెలంగాణ విభాగాల ప్రధానాధికారులు, విభాగాధిపతులు హాజరయ్యారు. భద్రతా విభాగ అధికారి స్వాగతం పలికి, కేంద్రాల భద్రతా ప్రదర్శనను వివరించారు. ఎన్టీపీసీ కార్యకలాపాల్లో భద్రతకు ఉన్న ప్రాధాన్యతను, భద్రతా విధానాల్లో నిరంతర మెరుగుదల అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధిపతి భద్రతా పతాకాన్ని ఆవిష్కరించి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ఏడాది భద్రతా దినోత్సవ అంశమైన "భద్రత కోసం ప్రజలను భాగస్వామ్యం చేయడం, అవగాహన కల్పించడం, సాధికారత కల్పించడం"ను ప్రస్తావిస్తూ, ప్రతి ఉద్యోగి చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యాలయంలో ప్రమాదకర పరిస్థితులు గమనించినప్పుడు పనిని నిలిపివేసే ధైర్యం ప్రతి ఒక్కరికి ఉండాలని సూచించారు. సున్నా ప్రమాదాల లక్ష్యాన్ని సాధించేందుకు భద్రతా సందేశం ప్రతి కార్మికుడికి చేరేలా విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలని కోరారు. భద్రతా సంస్కృతిని బలోపేతం చేయడంలో అన్ని విభాగాల కృషిని అభినందించారు. ఈ సందర్భంగా భద్రతా ప్రతిజ్ఞను ఆంగ్లం, హిందీ, తెలుగు భాషల్లో చదివించారు. కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా కార్యాలయ భద్రతా ప్రమాణాల పరిరక్షణకు తమ నిబద్ధతను మరోసారి చాటిచెప్పారు.

# ఫిర్యాదుదారుడిపైనే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారు

సీపీఎం నేత అశోక్ భార్య సౌజన్య ఆరోపణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** స్మశానవాటికలో సోలార్ ప్లాంట్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న సీపీఎం మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్‌పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని ఆయన భార్య సౌజన్య ఆరోపించారు. గురువారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో సీపీఐ, సీపీఎం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేష్ కుట్రపూరితంగా వ్యవహరించి అశోక్‌తో పాటు మండల కమిటీ సభ్యుడు కుమ్మరి నవీన్‌ను జైలుకు పంపించారని మండిపడ్డారు. సోలార్ ప్లాంట్‌కు వ్యతిరేకగా ఆరు రోజులుగా శాంతియుతంగా దీక్షలు చేస్తున్న అశోక్‌ను బుధవారం రాత్రి మాజీ సర్పంచ్ అనుచరులు దూషించారని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే రివర్స్‌లో అశోక్ పైనే కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాకుండా ఉండేందుకే, సోలార్ ప్లాంట్



నిర్వాహకుల వద్ద డబ్బులు డిమాండ్ చేశారనే నెపంతో అక్రమ కేసు సృష్టించి స్టేషన్ బెయిల్ కూడా ఇవ్వకుండా నేరుగా కోర్టులో హాజరుపరిచి జైలుకు పంపారని విమర్శించారు. ఈ అక్రమ అరెస్టులపై జాతీయ, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఫిర్యాదు చేస్తామని, న్యాయపోరాటం చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, కేవీపీఎస్ నాయకులు సీపెల్లి రవీందర్, మోదుంపల్లి శ్రవణ్, కుమ్మరి సందీప్, మదనపల్లి ప్రణయ్, కల్లెపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో వీహబ్ ప్రారంభం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం రంగంపల్లిలో నూతనంగా నిర్మించిన వీహబ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం సందర్శించి, పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వీహబ్ నూతన భవన నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, కేంద్రం నిర్వహణకు అవసరమైన ఫర్నీచర్ కూడా సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా జిల్లాలోని మహిళలకు వ్యాపార రంగంలో రాణించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వీహబ్ కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ. కాళిందిని మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని నెరవేస్తున్న సర్పంచ్.

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా, హరిపురం గ్రామంలో గుండేటి లత రాజవీరు ఏకైక పుత్రిక నవ్య వివాహం సందర్భంగా గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ పెళ్లి కానుకగా రు 5,016/ అందజేసి నూతన దంపతులను ఆశీర్వదించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు నూతన వధూవరులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని మనస్పూర్తిగా కోరుకున్నారు సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల హామీలో భాగంగా గ్రామంలో ప్రతి ఆడబిడ్డ పెళ్ళికానుక 5,016 రూపాయలు పెండ్లి కానుకగా అందజేస్తామని వారన్నారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, వార్డ్ సభ్యులు అసరి మహేందర్ యాదవ్, బేరం రాజయ్య, బొమ్మ ఐలయ్య, తుమ్మల చంద్రయ్య, లక్ష్మయ్య, కాసారపు మహేష్, గంధం రవి, గుండేటి కుమార్, ఇద రాకేష్, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లిలో గల ఆరఆర్ గార్డెన్‌లో గురువారం జరిగిన దేవనంది సంతోష్ వివాహ వేడుక జరిగింది. ఈ వేడుక "లో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఆరెల్లి మల్లేష్, లైసెట్టి రాజు, గంట తిరుమల్, మున్సిపల్ కౌన్సిలర్ ఫణీంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్, అరవింద్ తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చెక్ బౌన్స్ కేసులో సంవత్సరం జైలు

**రూ.13 లక్షలు వారం లోపు చెల్లించాలని ఆదేశం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి సంవత్సరం కారాగార శిక్షతో పాటు చెక్ మొత్తం రూ.13 లక్షలను వారం రోజుల్లో చెల్లించాలని ఖని రెండవ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ గురువారం తీర్పు వెలువరించారు. కోర్టు వర్గాల వివరాల ప్రకారం.. ఐబి కాలనీకి చెందిన సింగరేణి మాజీ ఉద్యోగి వి. గంగాధర్ రావు వద్ద గాంధీనగర్‌కు చెందిన సింగరేణి ఉద్యోగి కొయ్యడ మల్లేష్ 2020 అక్టోబర్‌లో విడతల వారీగా రూ.13 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అనంతరం స్టేట్ బ్యాంక్‌కు చెందిన చెక్కును ఇచ్చాడు. ఆ చెక్కును గంగాధర్ రావు బ్యాంకులో జమ చేయగా, మల్లేష్ ఖాతాలో తగిన నిల్వలు లేకపోవడంతో చెక్ నిరాదరణకు గురైంది. ఈ విషయమై గంగాధర్ రావు 2023లో గోదావరిఖని రెండవ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో తన న్యాయవాది ద్వారా కేసు దాఖలు చేశారు. విచారణ అనంతరం నిందితుడిపై ఆరోపణలు రుజువుకావడంతో కోర్టు సంవత్సరం కారాగార శిక్ష విధిస్తూ, చెక్ మొత్తాన్ని వారం రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది.




## కరెంట్ షాక్‌తో రైతు మృతి

కమలాపూర్: ప్రభాతవార్త:



కమలాపూర్ మండలం కన్నూరు గ్రామానికి చెందిన రైతు సుధటి కొండలరావు తండ్రి నారాయణ రావు (58) గురువారం తన వ్యవసాయ భూమిలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ తగిలి కరెంట్ షాక్ తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపడుతున్నారు. ఎస్సై దిలీప్ తెలిపిన వివరాల ప్రకారం, నారాయణ రావు తన పొలంలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ తగిలి కరెంట్ షాక్ తో మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు చూసి రైతులు జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ పరికరాలను ఉపయోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## *లక్ష్మీపూర్‌లో మోటార్ సైకిల్ ప్రమాదం : ఇద్దరు మృతి*

**కమలాపూర్: ప్రభాతవార్త:** ఈ నెల 1న కమలాపూర్ లక్ష్మీపూర్ గ్రామంలో మోటార్ సైకిల్ ప్రమాదంలో శనిగరం గ్రామానికి చెందిన బండ వినయ్ కుమార్ (20) మరియు పట్టేముల నాగరాజు (25) డివైడర్ కు ఢీకొని మృతి చెందారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు టీం, కమలాపూర్ ఎస్హెచ్ఓ నవీన్, ఆర్ అండ్ బి డిఇ రాజు, ఆర్టీవో ఇంచార్జ్ రమేష్ రాథోడ్ మరియు వేణుగోపాల్ గార్లు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును శాస్త్రీయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రమాదానికి అతివేగం మరియు మూలమలుపు తిరుగుచు, చీకటిగా ఉండడం కూడా ఒక కారణంగా గుర్తించారు. అప్రాంతంలో ఇక ముందు ప్రమాదాలు జరగకుండా తగు సూచనలు చేశారు. డ్రైవర్లు అతివేగం వద్దని, రోడ్డు నియమాలను పాటించాలని సూచించారు. ఈ ప్రమాదం జరిగిన తర్వాత పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బోరు మోటారు,స్టార్టర్ దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన పడిగెల నరసయ్య బావిలోని మోటారు మరియు స్టాటర్ వైరు నిన్న రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినారు దీనిపై వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది సుమారు 25000 వెయ్యిల వరకు నష్టం జరిగింది అని రైతు నర్సయ్య తెలిపారు.

## మరణంలో వీడని భార్యాభర్తల బంధం

నాలుగు గంటల వ్యవధిలోనే దంపతుల కన్నుమూత

గ్రామంలో విషాద ఛాయలు



పెగడపల్లి, ప్రభాతవార్త:

మరణంలో కూడా వీడని భార్యాభర్తల బంధం మండలంలోని మద్దులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. నాలుగు గంటల వ్యవధిలోనే భార్యాభర్తలు కన్నుమూశారు. వివాహంలో జీవితాంతం తోడుగా ఉంటానని, కష్టాల్లో పాలుపంచుకుంటానని వివాహంలో ప్రమాణం చేసి వైవాహిక జీవితంలో అడుగుపెట్టిన దంపతులు, మర ణంలో కూడా దాంపత్య జీవితాన్ని వీడలేదు. మద్దులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుర కంటి సత్తిరెడ్డి తండ్రి చుక్కా రెడ్డి వృద్ధాప్యం, అనారోగ్య కారణాలతో బుధవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో మృతిచెందారు. భర్త మరణాన్ని తట్టుకోలేక భార్య శంకరవ్వ అదే రాత్రి 11 గంటలకు మృతిచెందారు. వివాహ సంబంధం మరణంలో కూడా వీడని భార్యాభర్తల అనుబంధం అని గ్రామ ప్రజలు అంటున్నరు. భార్యాభర్తలు మరణించడంతో గ్రామంలో ఉన్న వారి హృదయాలను కలచివేసింది.

## వీధి కుక్కల స్వైర విహారం

పశువులకు గాయాలు.

**ప్రభాతవార్త కోనరావుపేట:** కోనరావుపేట మండల కేంద్రంలో వీధి కుక్కలు స్వైర విహారం గత కొన్ని రోజులుగా రాత్రిలో ఇంటిముందు ఉన్న పశువులపై వీధి కుక్కలు గాయపరుస్తూ ఉన్నాయి గ్రామానికి చెందిన కరెడ్ల రాజేందర్ అనే రైతుకు చెందిన లేగ దూడలను బుధవారం రాత్రి భయంకరంగా గాయపరిచాయి గతంలో కూడా గ్రామంలో కుక్కల దాడికి పశువులు మృతి చెందాయి పశువుల దావకానలో డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు

## మోటార్ల దొంగల ఆగడాలతో రైతుల ఆందోళన

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంతో పాటు కొండాపూర్ గ్రామాలల్లో రైతులు మోటార్ దొంగల ఆగడాలతో తీవ్రంగా ఆందోళన పడుతున్నారు. ఎస్ఆర్ఎస్పి కాలువ కింద పంటలు సాగుచేస్తున్న రైతులు కాలువ నీటిని మోటార్ల ద్వారా పొలాలకు నీరందించి సాగు చేస్తున్నారు. మేడిపల్లి, కట్లకుంట ఎస్సారెస్పీ కాలువకు అమర్చిన 7 ఏడు మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. గత నెలలో కొండాపూర్, మేడిపల్లి, శివగంగ శివారు వైపున కాలువపై అమర్చిన తొమ్మిది మోటార్లను లోడింగ్ వాహనంతో వచ్చి ఎత్తుకెళ్లిన ఘటన కలకలం రేపింది. ఈ నెలలో భీమన్న ఆలయం వైపున ఉన్న పొలాల నుంచి మరో ఆరు మోటార్లు దొంగలించడంతో రైతుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. వాతావరణ మార్పులతో ఉష్ణోగ్రతలు పెరిగిన నేపథ్యంలో వరి పంటకు నిరంతర నీరు అవసరమని, మోటార్లు లేకపోతే నీరందక పంట ఎండిపోతుందేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు."పంట కీలక దశలో ఉన్న ఈ దశలో మోటార్లని దొంగిలిస్తే మళ్లీ అమర్చుకోవడానికి రైతులకు దాదాపుగా రూ. 10వేల నుండి 12 వేల వరకు ఖర్చు అవుతోందని, ఇలా ఖర్చులు పెరిగితే పెట్టుబడి తిరిగి వస్తుందా? లేక అప్పులే మిగులుతాయా?" అని బాధిత రైతులు వాపోతున్నారు. పోలీసులు దొంగలను గుర్తించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ప్రతి పౌరుడికి ఆధార్ అందేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గురువారం ఆధార్ అప్‌డేషన్‌పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలని, ఉన్న కార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పాఠశాలల వారీగా ప్రతి విద్యార్థికి ఆధార్ అందేలా చూడాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆధార్ లేని వారు ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. కొత్త ఆధార్ కార్డుల జారీ, సవరణలు, అప్‌డేషన్ ప్రక్రియపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని పేర్కొన్న ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఏప్రిల్ 13 నుండి అరైవ్ అలైవ్ కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించే ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన భద్రతా చర్యల వల్ల గత ఏడాదితో పోలిస్తే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ఇదే స్ఫూర్తితో అధికారులు పని చేయాలని పేర్కొన్నారు. రహదారులపై ప్రమాదాలు జరిగిన పది నిమిషాల్లోనే అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకునేలా పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్‌బీ భావ్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ట్రాఫిక్ పోలీసులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పై కేంద్రం విధించిన ఆంక్షలు సడలించాలి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఉపాధి హామీపై కేంద్రం విధించిన ఆంక్షలు సడలించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా సర్పంచులకు అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లు వారి బాధ్యతలు నిర్వర్తించాలంటే గ్రామ ప్రజల సహకారం ముఖ్యమైనది గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత త్రాగునీరు వీధి దీపాలు తదితర ముఖ్య వసతులు సక్రమంగా అందించే విధంగా ప్రజాప్రతినిధులు ప్రాధాన్యం ఇవ్వాలి. వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా త్రాగునీటి వృధాను అరికట్టాలి . గ్రామాల్లో డంపింగ్ యార్డ్ నిర్వహణ పటిష్టంగా అమలుచేయాలని ,గ్రామంలో చెత్త సేకరణలో తడి పొడి చెత్త వేరుగా చేసి ప్రజల నుండి తీసుకోవాలి, తద్వారా గ్రామంలో కంపోస్టు ఎరువు తయారు అవుతుంది. గ్రామానికి లాభం చేకూరుతుంది. గ్రామంలో ప్లాస్టిక్ వేరుచేసి ఇవ్వడం ద్వారా రీసైక్లింగ్ చేసే అవకాశం ఉంటుంది అని,చెత్త తో పాటే ఇవ్వడం వల్ల కరగదు అని అన్నారు. గ్రామాల్లో వేసవి సమయంలో పల్లె ప్రకృతి వనాలు మొక్కలు చెట్ల పరిరక్షణకు ప్రాముఖ్యత ఇస్తూ నీటితడులు అందించాలి. ప్రతి వారం గ్రామాల్లో డ్రై డే నిర్వహించి నిలువ నీటిని శుభ్రం చేయడం ద్వారా రోగాలు రాకుండా,దోమలు పెరగకుండా చూడవచ్చు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు అధికారులు ప్రభుత్వం రూపొందించిన అంశాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ అధికారుల ద్వారా సమన్వయం చేసుకొని గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ రూపంలో పన్నులు చెల్లిస్తుందని తెలంగాణ రాష్ట్రానికి 40 శాతం ఇస్తుందని హక్కుగా రావాల్సిన వాటా మాత్రమే మనకు వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పేరు మార్చి కఠిన నిబంధనలు అమలు చేయడం వల్ల రాష్ట్రాలకు ఇబ్బందిగా మారిందని అట్టి నిబంధనలను సడలించాలని ఈ సందర్భంగా కోరారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వాసవి,సూపరిండెంట్ శ్రీనివాస్, పి ఆర్ ఏ ఈ విజయ్ , ఆర్ బ్ల్యూఎస్ ఎ ఈ వినయ్,హౌసింగ్ ఎ ఈ భార్గవ్ ,సర్పంచులు మహేష్,గంగాధర్,సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐ పెద్దపల్లిలో స్వల్పకాలిక కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐలో ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద వివిధ ట్రేడ్స్‌లో స్వల్పకాలిక శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఇందులో భాగంగా సి.ఎన్.సి ఆపరేటర్ (వి ఎం సి), ఎలక్ట్రికల్ వెహికల్ సర్వీస్ లీడ్ టెక్నీషియన్, త్రీ డి ప్రింటింగ్ ఆపరేటర్ వంటి కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, బ్యాంక్ పాస్ బుక్ మరియు తాజా ఫోటోలతో కూడిన బయోడేటాను సమర్పించాల్సి ఉంటుంది. ఈ శిక్షణ కోసం ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవడానికి మార్చి 6వ తేదీ చివరి గడువు కాగా, మార్చి 7వ తేదీ నుండి తరగతులు ప్రారంభమవుతాయి. శిక్షణ సమయంలో ఆధార్ అనుసంధానిత బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి అని, పూర్తి వివరాలకు 6303662956, 8500467552 నంబర్లలో సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కోరుట్ల వార్త

## మున్సిపల్ కార్యాలయంలో శ్రమదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం శ్రమదానము కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆధ్వర్యంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరచారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ అన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 6 నుంచి 12వ తేదీ వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని వార్డుల నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐలాపూర్ లో డిఆర్డిఓ రఘువరన్ పర్యటన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘు వరన్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనుల తనిఖీ చేసి గ్రామ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పని ప్రదేశాలను, డ్రైనేజీ ముగింపు పాయింట్లను, సి.ఎస్.సి నిర్మాణ పనులను సందర్శించారు. పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్న ఆయన, నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పనులను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీల హాజరు నమోదులో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. మొబైల్ ద్వారా కూలీల ఫోటోలను ఎలా క్యాప్చర్ చేయాలని, హాజరును ఆన్‌లైన్‌లో ఎలా అప్‌లోడ్ చేయాలనే అంశాలపై క్షేత్రస్థాయి అధికారులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్ , పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి కి సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :



రాజ్యసభ సభ్యుడిగా పదోన్నతి పొందుతున్న ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఆయన నివాసంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

# గోదావరిఖనిలో మిన్నంటిన న్యాయవాదుల ఆగ్రహం





నేటి నుంచి రిలే నిరాహార దీక్షలు

22వ రోజుకు చేరిన విధుల బహిష్కరణ

సీఐ ఇంద్రసేన రెడ్డి, గన్‌మెన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించిన వన్‌టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, గన్‌మెన్ ప్రవీణ్‌లను బదిలీ చేయాలని లేదా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఖని న్యాయవాదులు గురువారం కోర్టు ఎదుట రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఇదే సమయంలో విధుల బహిష్కరణ 22వ రోజుకు చేరుకోవడం గమనార్హం. పోలీసు అధికారుల వైఖరిపై న్యాయవాదుల ఆగ్రహం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. దీక్షలను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్, సీనియర్ న్యాయవాది గొర్రె రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ, న్యాయవాదిపై దాడి చేసిన గన్‌మెన్ ప్రవీణ్‌పై, న్యాయవాదులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఐ ఇంద్రసేన రెడ్డిపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐపై ఇప్పటికే నాలుగు ఘటనలకు సంబంధించిన ఆరోపణలు ఉన్నప్పటికీ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది అని వ్యాఖ్యానించారు. న్యాయవాదుల గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరించిన అధికారిని కాపాడే ప్రయత్నం జరుగుతోందా అని ప్రశ్నించారు. చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే చట్టాన్ని ఉల్లంఘిస్తే ప్రజలకు న్యాయం ఎలా దొరుకుతుందని నిలదీశారు. న్యాయవ్యవస్థకు అవమానం జరిగిందని, ఇది కేవలం ఒక వ్యక్తి సమస్య కాదని, న్యాయవృత్తి గౌరవానికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. వెంటనే సీఐను సస్పెండ్ చేసి నిష్పక్షపాత విచారణ జరపకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపడతామని పేర్కొన్నారు. గురువారం జరిగిన రిలే నిరాహార దీక్షల్లో మార్కాపురి తిలక్, గూడెపు వెంకటేష్, సిరాల రామకృష్ణ, అఖిల్ కృష్ణ, నిఖిల్ కుమార్ పాల్గొన్నారు. న్యాయవాదుల ఐక్యతతో కోర్టు ప్రాంగణం నినాదాలతో మార్మోగింది. దీక్షలకు పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సంఘీభావం తెలిపారు. న్యాయవాదులపై జరిగిన అవమానకర సంఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసు వ్యవస్థ న్యాయవాదులను గౌరవించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు నారాయణదాస్ మారుతి, బుర్ర వెంకటేష్, బాను చందర్, కోడి రామకృష్ణ, కిరణ్ జీ, కనకరాజు, వీరలాల్, పొన్నం విజయ్ గౌడ్, రామచందర్, వోల్లల మల్లేశం, వోల్లల కమలాకర్ తదితరులు హాజరయ్యారు. బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ముచ్చకుర్తి కుమార్, డి. గోపాల్ రెడ్డి, పంగా శంకర్, రాగం శ్రీధర్, సభ తబస్సుం, శోభ, పులిపాక రాజ్‌కుమార్, కాదసి శేఖర్, గాదె శ్రీలత పాల్గొన్నారు. సీనియర్, జూనియర్ న్యాయవాదులు అమరేందర్ రావు, గుల్ల రమేష్, పెట్టేం శ్రీనివాస్, సీతాకారి చంద్రశేఖర్, నూతి సురేష్, రామ టెంకి శ్రీనివాస్, గంగాధర్, శ్రీకాంత్, ఎంచర్ల మహేష్, రేష్మ, ప్రసన్న, పుట్ట అంజలి, షమీమ్ సుల్తానా, రజిత, అంజలి, సుజాత, సౌందర్య తదితరులు మద్దతు తెలిపారు. న్యాయవాదులపై జరిగిన ఘటనపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు మరింత ఉధృతం కావచ్చనే సూచనలు కనిపిస్తున్నాయి.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగా శ్రావణి ఇంటిపై దాడి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బీజేపీ నుండి సస్పెండ్ అయిన కొందరు వ్యక్తులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి గురువారం దాడి చేశారుఇంటి ముందు ఏర్పాటు చేసిన కుర్చీలు, టెంట్ ధ్వంసం సాయంత్రం ఎంపీ అరవింద్ ప్రెస్ మీట్ నేపథ్యంలో ఇక్కడ ప్రెస్ మీట్ పెట్టడం ఏమిటి అని జిల్లా బిజెపి కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టాలని కుర్చీలను కింద పడేశారుకుటుంబ సభ్యులను బెదిరిస్తూ దాడికి తీవ్ర ప్రయత్నంసమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరీ హంగామా సృష్టించిన వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు

## ఆసుపత్రిలో మందుల కొరత రాకుండా పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ

సుల్తానాబాద్,ప్రభాతవార్త:



ఆసుపత్రుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ మందుల కొరత రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ఓపీ సేవలను పరిశీలించారు. డెంటల్ ఓపీకి వస్తున్న కేసుల వివరాలు, రోగులకు అందిస్తున్న చికిత్సపై సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం రెగ్యులర్ హెల్త్ చెకప్స్ నిర్వహించాలని, అవసరమైన వ్యాక్సినేషన్ వంద శాతం చేరేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి కూడా ఆరా తీశారు. అలాగే ఎన్‌సీడీ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, ఆసుపత్రిలో ఎట్టి పరిస్థితుల్లోనూ మందుల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి ఆర్ఎంఓ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలి

విద్యార్థులు చదువుతో పాటూ క్రీడల్లో ప్రతిభ చూపాలి

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి ఆర్వింద్



**కోరుట్ల, ప్రభాతవార్త :** విద్యార్థులు తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని, విద్యార్థులు చదువుతో పాటూ క్రీడల్లో ప్రతిభ చూపాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి ఆర్వింద్ అన్నారు. పట్టణ శివారులోని జంబిగద్దె సమీపంలో నవోదయ పాఠశాల శాశ్వత భవన నిర్మాణం కోసం మంజూరు చేసిన ప్రభుత్వ స్థలాన్ని, మ్యాప్ ను ఎంపీ పరిశీలించారు. భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం పట్టణంలోని అయ్యప్పగుట్ట కాలనీలో ఉన్న నవోదయ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో ఎంపీ పాల్గొని మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెంపొందుతుందని తెలిపారు. ఆటలను జీవితంలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. క్రమశిక్షణతో చదివి ఐఎఎస్, ఐపీఎస్ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నవోదయ పాఠశాలలో గ్రీజర్, ఆర్వో ప్లాంట్, జనరేటర్ కోసం ఎంపీ నిధులు అందిస్తానని తెలిపారు. ఇరాన్, అమెరికా యుద్ధం కారణంగా గల్ఫ్ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. అక్కడ నివసిస్తున్న తెలంగాణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గల్ఫ్ కార్మికుల కోసం టోల్డ్ నంబర్ ఏర్పాటు చేసినట్లు ఎంపీ తెలిపారు. అపత్కాలంలో గల్ఫ్ కార్మికులు ఇండియా ఎంబసీ, టోల్డ్ నంబర్లో సంప్రదించాలని సూచించారు. అనంతరం చదువుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పుట్బాల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, జాతీయ పసుపు బోర్డు అధ్యక్షుడు గంగారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ బ్రహ్మానందరెడ్డి, ఎంఈవో గంగుల నరేశం, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ ఫౌండేషన్ కు నారి కీర్తి అవార్డు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండలం గూడెం గ్రామములో స్థాపించబడిన అన్నపూర్ణ ఫౌండేషన్ కు అంతర్జాతీ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాష సంస్కృతి సౌజన్యంతో విశ్వ సాహితీ కళావేదిక రవీంద్ర భారతిలో నారికీర్తి అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమములో అన్నపూర్ణ ఫౌండేషన్ సభ్యురాలు కుర్ర సావిత్రి, బొప్ప విజయలక్ష్మి ్మ, మద్దివేని స్వరూప, పిల్లల మర్రి విజయ, బోప్పపద్మలత, లు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు శ్రీకారం

**బీర్‌పూర్ ప్రభాతవార్త:**జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేయనున్న 99 రోజుల కార్యాచరణపై మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయత్ కార్యదర్శులు, సర్పంచ్‌లకు ప్రణాళిక వివరాలను మండల అభివృద్ధి అధికారిని భీమేశ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 6 నుండి జూన్ 12 వరకు మొత్తం 99 రోజుల పాటు పది ప్రధాన థీమ్స్ కింద వివిధ శాఖల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల, పారదర్శక పరిపాలన లక్ష్యంగా ఈ కార్యక్రమాలు అమలు చేయబడతాయని పేర్కొన్నారు. మొదటి దశలో మార్చి 6 నుండి 15వ తేదీ వరకు పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైల్స్ క్లియరెన్స్ పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. గ్రామాలలో శుభ్రత చర్యలు చేపట్టి ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు పరిపాలనలో వేగం తీసుకురావడం ఈ దశ లక్ష ్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సహకరించాలని ఎంపీడీవో కోరారు. ఈ సమావేశంలో ఎంపీఓ, మధు సుధాన్ మండల సిబ్బంది, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ అవకాశాలను ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విడుదల చేసిన రెండు నోటిఫికేషన్లలో మొదటిది అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ కాగా, దీనికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల అభ్యర్థులు ఈనెల 9వ తేదీన గుంటూరులో జరిగే ర్యాలీకి అవసరమైన పత్రాలతో నేరుగా హాజరు కావాలని సూచించారు. రెండవ నోటిఫికేషన్ ద్వారా 2027 రిక్రూట్‌మెంట్ కోసం 22 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న అవివాహిత అభ్యర్థులు మార్చి 10వ తేదీ లోపు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వెబ్సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ రెండు నోటిఫికేషన్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత ఉండాలని, ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాల కోసం వెబ్సైట్లను సందర్శించి సమాచారం పొందవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

## మహిళలలు ఆటల పోటీలు విజయవంతం చేయండి

సర్పంచ్ సుంకరి మహేందర్

**రామగిరి ప్రభాతవార్త:**రామగిరి మండలం ముస్త్యల గ్రామంలో మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు మహిళభవన్ వద్ద శుక్రవారం ఆటల పోటీలునిర్వహించడం జరుగుతుందనీ ఈ ఆటల పోటీలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ సుంకర మహేందర్ ప్రకటనలో తెలిపారు. అలాగే ఈ పోటీలో గెలిచిన వారికీ మార్చి 7 న మహిళా గ్రామసభ(మహిళా దినోత్సవం సందర్భంగా ) బహుమతులు అందజేయడం జరుగుతుందని కావున మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పది పరీక్షలకు పది రోజులే..







ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య
ఉదయం సాయంకాలం తరగతులు
టెన్త్ విద్యార్థులకు స్నాక్స్
విద్యార్థులకు వేకప్ కాల్ చేస్తున్న ఉపాధ్యాయులు
వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు

**మల్లాపూర్ ప్రభాతవార్త** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటున్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 13 వరకు పదో తరగతి పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నారు. పబ్లిక్ పరీక్షల కొరకు పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఆయా సబ్జెక్టు టీచర్లు నిర్వహిస్తున్నారు. సిలబస్ పూర్తి 2025 డిసెంబర్లోనే పదవ తరగతి సిలబస్ ఉపాధ్యాయులు కంప్లీట్ చేశారు. జనవరి మాసం నుండి పాఠ్యాంశాలను రివిజన్ చేశారు. **ప్రీ ఫైనల్....** పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఫిబ్రవరి మాసంలో మొదటి ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించి ఆయా జవాబు పత్రాలను సంబంధిత ఉపాధ్యాయులు చేసి విద్యార్థులకు తాము చేసిన తప్పులను వివ రించారు. ఆన్ విల్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు విద్యా బోధనతో పాటు పరీక్ష పత్రాలను దిద్దుతూ చేసిన తప్పిదాలను పునరా వృతం చేయకుండా విద్యార్థులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. రెండు ప్రీ ఫర్ పరీక్షల ప్రస్తుతం జరుగుతున్నాయి. కరీంనగర్ డిసిఇబి నుండి వచ్చిన స్పెషల్ టెస్టులను నిర్వహించారు. స్నాక్స్ టెన్త్ విద్యార్థులకు సాయంకాల తరగతులు ముందు ప్రతిరోజు వివిధ రకాలైనటువంటి రాష్ట్ర ప్రభుత్వం స్నాక్స్ ఇస్తుంది. విద్యార్థులకు కొంత శక్తి రావడానికి స్నాక్స్ ఇవ్వడం జరుగుతుంది. ఉదయం సాయంకాల తరగతులు అన్ని ప్రభుత్వ పాఠశాలల చదివేటటువంటి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం ఎన్ని గంటల నుండి తొమ్మిది గంటల 15 నిమిషాల వరకు నుండి ఐదు గంటల 15 నిమిషాల వరకు ఆయా సబ్జెక్టు టీచర్ల పర్యవేక్షణలో స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థుల డౌట్స్క నివృత్తి పదవ తరగతి విద్యార్థులకు ఆయా సబ్జెక్టులలో వచ్చేటటువంటి డౌట్స్క సంబంధిత సబ్జెక్టు టీచర్లు ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ వారి అనుమానాలను వివరిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రతి తరగతిలో ఆవరేజ్ బీలో ఆవరేజ్ ఇంటలిజెన్స్ విద్యార్థులు ఉంటారు. పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థుల కోసం సంబంధిత సబ్జెక్టు టీచర్లు ప్రత్యేక తరగతులను నిర్వహించడమే కాకుండా వారి కోసం ప్రత్యేక సెలెక్టెడ్ ప్రశ్నపత్రాన్ని తయారుచేసి పరీక్షలు నిర్వహిస్తూ అట్టి విద్యార్థులను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. వేకప్ కాల్స్ ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకి విద్యార్థుల తల్లిదండ్రులకు వేకప్ కాల్ చేసి విద్యార్థులను లేపి చదివేటట్లు చేస్తున్నారు. విద్యార్థులు లేపి చదివించే తట్టు ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకుంటున్నారు. మల్లాపూర్ మండలంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలు 12 12 పాఠశాలలు, ఒక మోడల్ స్కూల్, ఒకటి కస్తూర్బా పాఠశాల మొత్తం 14 పాఠశాలలు ఉన్నాయి. ఈరోజు నుండి పదవ తరగతి హాల్ టికెట్లు నెట్లో అందుబాటులో ఉన్నాయి.

## మారిన పది పరీక్షల విధానం

ఈసారి ఒక్కోపరీక్షకు మూడు నుంచి ఐదు రోజుల సమయంగ్యాప్ రోజుల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులుపదో తరగతి వార్షిక పరీక్షల విధానంలో ప్రభుత్వం ఈసారి మార్పులు తీసుకువచ్చింది. మారిన విధానం ప్రకారం విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది వరకు వార్షిక పరీక్షలు ఆదివారాలు మినహాయించి వరుసగా నిర్వహించేవారు. ఒక్కో పరీక్షకు మధ్యలో గడువు ఉండేది కాదు. ప్రస్తుతం మారిన విధానం ప్రకారం మార్చి 14 నుంచి ఏప్రిల్ 14 వరకు కొనసాగుతాయి. పరీక్షకు మధ్య గ్యాప్‌తో విద్యార్థులు బాగా చదివి పరీక్షలకు సిద్ధమై మంచిమార్కులు సాధించాలన్న లక్ష్యంతో ఈ విధానం అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య వసతులు

**కేత్రి దామోదర్ రెడ్డి మండల మండల విద్యాధికారి**

పదో తరగతిలో మెరుగైన ఫలితాల కోసం ఉదయం సాయంకాల తరగతులు నిర్వహిస్తున్నాము. ప్రతిరోజు ఉదయము వేకప్ కాల్ చేసి విద్యార్థులను చదివే విధంగా చూస్తున్నాము. అభ్యాస దీపికలు ద్వారా ప్రిపేర్ చేయించుతున్నాము. గత సంవత్సరం 96 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు పాస్ కావడం జరిగింది. ఈ సంవత్సరం 100 రిజల్ట్ వచ్చే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నాం.

## జిల్లా టాపర్గా నిలుస్తాం

**మంచి కట్ల భూమేశ్వర్ మోడల్ స్కూల్ హెడ్మాస్టర్**



2025 26వ సంవత్సరం విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల నుండి 10వ తరగతిలో జిల్లా టాపర్గా నిలవాలని లక్ష్యంతో టెన్త్ విద్యార్థులను ప్రిపేర్ చేస్తున్నాము. గత సంవత్సరం మా పాఠశాల నుండి మండలంలో అత్యధిక 557 మార్కులు సాధించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో ఇంకా అత్యధిక మార్కులు సాధించడం కోసం నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతున్నాం.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్య

**గుగ్లవత్ రాజేందర్ సర్పంచ్ వివిరావుపేట్**



ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలలో మంచి నాణ్యమైన విద్యను సూచిస్తులైన అనుభవం గల ఉపాధ్యాయులచే అందించడం జరుగుతుంది. కార్పొరేట్ కు దీటుగా పాఠశాల భవనాలతో పాటు విద్యార్థులపై వ్యక్తిగత సిద్ధ తీసుకుంటున్నాం. ఈసారి పదవ తరగతిలో 100 పాస్తోపాటు మండల టాపర్గా నిలుస్తాం.

## అర్థమయ్యే రీతిలో విద్యాబోధన

**రిశ్వంత్ విద్యార్థి**



పాఠ శాలలో ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేస్తున్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేస్తున్నారు. ఉదయం సాయంకాలం తరగతులు నిర్వ హిస్తున్నారు. పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయి ప్రత్యేక వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని నాణ్యమైన విద్యను అందిస్తున్నారు.

# మెట్‌పల్లి వార్త



## మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:





మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో జరుగుతున్న పన్నుల వసూళ్ల ప్రక్రియపై ఆయన సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను మరియు ఇతర పన్నుల వసూళ్ల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సమయానికి అందేలా పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వసూళ్లను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఎక్కువ కాలంగా బకాయిలు ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి వసూళ్లు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో పన్నుల వసూళ్లలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ పన్నులు చెల్లించేలా ప్రోత్సహించాలని తెలిపారు. మున్సిపల్ సేవలను మెరుగుపరచడంలో పన్నుల వసూళ్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ తనిఖీలో మున్సిపల్ అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల ఘాట్ల పరిశీలన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



వచ్చే సంవత్సరం జులైలో జరగబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా మెట్పల్లి డీఎస్పీ ఏ. రాములు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోమటి కొండాపూర్, ఎర్దండి, మూలరాంపూర్, భర్దిపూర్, వేములకుర్తి గ్రామాల్లో ఉన్న గోదావరి పుష్కర ఘాట్లను పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ వరప్రసాద్, ఎస్సై జి. నవీన్ కుమార్ తో ఘాట్ల పరిస్థితులను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ప్రాథమిక విద్యా నైపుణ్యాలు తప్పనిసరిగా నేర్పించాలి

ప్రధానోపాధ్యాయురాలిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్.

– జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాథమిక విద్యా నైపుణ్యాలు తప్పనిసరిగా నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మెటుపల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా విద్యార్థులు చదువుతున్న తీరును స్వయంగా పరీక్షించి, 9వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి సరిగా చదవలేకపోవడం గమనించి ప్రధానోపాధ్యాయురాలిపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కనీస ప్రాథమిక చదవు నైపుణ్యాలు కూడా రాకపోవడం ఆందోళనకరమని పేర్కొంటూ, ప్రధానోపాధ్యాయురాలిని ప్రశ్నించారు. అనంతరం కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ.. పాఠశాలలో ప్రతి విద్యార్థికి సరైన విధంగా చదవడం నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, 30 రోజులలోగా ప్రతి విద్యార్థికి కనీసం చదవడం రావాలని లేకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలి పారు. మరోసారి సారి పాఠ శాల సదర్శించే లోపు పరిస్థితి మెరుగుపడకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేసి, బోధనలో నాణ్యతను పెంచాలని, ప్రతి విద్యార్థి చదువులో ముందుకు రావడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈపరిశీలనలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్, విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, తహశీల్దార్ నీత తదితరులు పాల్గొన్నారు.



# పాతుకుపోయిన ప్రభుత్వ,కాంట్రాక్ట్ ఉద్యోగులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**

గత పది సంవత్సరాల నుండి మండలములోని ఆయా శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారు అయింది.ప్రభుత్వాలు మారిన ప్రభుత్వమే మనది,ప్రజా ప్రతినిధులు మనవాళ్లే, మనను ఎవరు ఏమి చేయలేరు అనే ధీమాతో తూ తూ మంత్రంగా ఉద్యోగాన్ని కొనసాగిస్తున్న పట్టించుకునే అధికారి కరువు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఉద్యోగికి కనీసం 5ఏండ్ల కొకసారి స్థాన చలనం తప్పనిసరి. కానీ అందరికి కాదు ఆ నిబంధన కొందరికి వర్తించదు అన్నట్లుగా మండలములో కొనసాగుతుంది.జిల్లా అధికారుల అండనా,ఉద్యోగికి ప్రజా ప్రతినిధుల వెనుక ఉన్న ధీమానా అని మండల ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.ఆ సీనియర్ అధికారులకు ఎలాంటి రూల్స్ వర్తించవు.ఉదయం పది గంటలకు విధులకు హాజరు కావాలసిన వారు వారికి తీరిక సమయములోవచ్చి అధికారులను ప్రసన్నం చేసుకుంటున్నట్లు ప్రజల నుండి ఆరోపణలు.ఇంకా కొందరు ప్రభుత్వ, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉదయాన్నే సమయానికి కార్యాలయానికి హాజరై అధికారిని ప్రసన్నం చేసుకున్నాక మండల కేంద్రములో రాజకీయ నాయకులతోపాటు పలుకుబడి ఉన్న వ్యక్తులతో బాతకానీలు కొనసాగిస్తూ సమయం వెళ్ళదీస్తున్నట్లు ఆరోపణలు.ఒక్క శాఖ అని కాదు రెండు మూడు శాఖల్లో అధికారులు దాదాపు 5 నుండి పది సంవత్సరాలు తిష్ట వేసుకొని వారి ఉద్యోగాన్ని కాపాడుకుంటూ అనుకున్న వారికి సేవలు అందిస్తున్నట్లు ఆరోపణలు.ఇక కొందరు గౌరవ వేతనం పొందే ఉద్యోగులు అయితే ఏ అధికారికి భయం గౌరవం ఇవ్వక పోవడం వెనుక మండల అధికారుల అలసత్వమా,ఉద్యోగులపై పట్టు లేకపోవడమా అనే మీమాంసలో ఉన్నట్లు ప్రజల ఆరోపణలు.ప్రజలకు జవాబుదారిగా పని చేయాల్సిన అధికారులు సమస్యలపై కార్యాలయాలకు బాధితులు వస్తే బాధ్యత మరిచి పని చేస్తున్నారని ఆరోపణలు.తిష్ట వేసుకొని మండలములోఏండ్ల తరబడి నుండి పని చేస్తున్న కాంట్రాక్ట్,ప్రభుత్వ ఉద్యోగులపై ఇప్పటికైనా జిల్లా అధికారులు బదిలీలకు పూనుకుంటారా,లేదా వేచి చూడాల్సిందే.ఆయా శాఖల్లో ఏండ్ల తరబడి నిరక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులపై స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారిస్తారా లేదా వేచి చూడాల్సిందే.

# సిరిసిల్ల వార్త

## ఆర్థిక సాయం అందజేత

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



మున్సిపల్ పరిధి లోని చంద్రంపేట్ 12వ వార్డు కు చెందిన భార్గవి వివాహానికి ఎమ్మెల్యే కేటీఆర్ ఆర్థిక సహాయం మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చేతుల మీదుగా నగదు చీరను అందజేశారు. తల్లిదండ్రులు కోల్పోయిన భార్గవి, తమ్ముడితో బంధువుల దగ్గర ఉంటుంది. ఈనెల 12న భార్గవి వివాహ , పరిస్థితులను ఎమ్మెల్యే కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి 50 వేల నగదు తో పాటు చీర సారెను అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి , 12 వార్డు కౌన్సిలర్ నాగరాజు, మ్యానరవి వార్డు అధ్యక్షులు విరగొని శ్రీనివాస్, 1 వార్డు కౌన్సిలర్ బూర బాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ఐడీఓసీలో పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథం ప్రారంభం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికళి కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు టీ ఎస్ రెడ్ కో ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమ లో భాగంగా పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అవగాహన కల్పించాలని



సూచించారు.మూడు కిలోవాట్ల సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి ఆరు సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అన్నారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు. మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని సూచించారు. ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో సెస్ ఎండీ బిక్షపతి, డీఈ అంజయ్య, డీఓ మునీందర్ రెడ్డి, ఏడీఓ లక్ష్మీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లను తనిఖీ చేసిన పోలీసులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



మండలములో విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను ఎస్ఐ అశోక్ అనుమతితో స్థానిక పోలీసులు గురువారం తనిఖీ చేపట్టారు.మండల కేంద్రములో ఇసుకతో వెళ్తున్న ట్రాక్టర్ ను ఆపి అనుమతి పత్రాన్ని, చలానును పరిశీలించారు.ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తనిఖీ చేశారు.అన్ని అనుమతులు తీసుకున్న తర్వాతే ఇసుకను తరలించాలని ట్రాక్టర్ యజమానులకు వారు సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలోహెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ చంద్ర శేఖర్ ఉన్నారు.

## ఈ నెల 7న న్యాయ నిర్మాణ్ భవన్‌కు శంకుస్థాపన

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలో నూతన న్యాయస్థాన భవన సముదాయానికి శ్రీకారం జరగనుంది. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా రూపు దిద్దుకోనున్న న్యాయస్థాన భవనానికి ఈ నెల 7 వ తేదీ శని వారం ఉదయం 10 గం.లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి నీరజ వెల్లడించారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్త, జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాం హాజరవుతున్నారు. వీరితోపాటు జస్టిస్ పి శ్యామ్ కోసి, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయ సేన్ రెడ్డి, జస్టిస్ వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ జె శ్రీనివాస్ రావు, జస్టిస్ నందికొండ నర్సింగరావు తదితరులు హాజరవుతున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లాలో అధికార అనధికార ప్రముఖులు న్యాయవాదులు న్యాయస్థానం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు

## మహిళలకు నైపుణ్య శిక్షణ

**ఇల్లందకుంట–ప్రభాతవార్త:**ఉపాధి హామీ పథకం క్రింద ఉన్నతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు శిక్షణ ఇచ్చారు.ఎస్‌బిఐవారి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఫాస్ట్ ఫుడ్ తయారీపై నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభిం చిన్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోమండల, జిల్లా అధికారులు, సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.



## దుర్గమ్మ గుడి పునర్నిర్మాణం

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామములో దుర్గమ్మ ఆలయ పునర్నిర్మాణానికి దాతల సహకారంతో చందాలు వేసి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సంబంధించి ఎవరైనా దాతలు ముందుకు వస్తే ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో సుంచ శివ రాజయ్య,మహేష్,రాజు,ప్రశాంత్, బాబు, నరేష్, కదిరె సత్తయ్య,సదిమెల సురేష్,వినోద్,సంతోష్,బొప్పురపు తిరుపతి, మినప బాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి టేకు మంచాల అందజేత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**

మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలోపేద కుటుంబానికి చెందిన గంగాధర స్వరూప యాదగిరి కూతురు వర్షిణి వివాహానికి బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి గురువారం10 వేల రూపాయల విలువ గల టేకు మంచాలను గురువారం అందించారు.ఈ కార్యక్రమంలో పయ్యావుల నవీన్,కొడిముంజ శ్రీనివాస్,బొల్లం రాంసాగర్,బొప్ప శ్రీనివాస్, ఎద్దు నాగరాజ్,కీర్తి రాజు, మామిండ్లమహేందర్,బొప్ప రాములు,తిప్పరవేని చంద్రయ్య,అంతగిరి, ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.



## మహిళా సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



మండలములోని రేపాక గ్రామంలో త్వరలో నిర్మించబోయే మహిళా సంఘ భవనానికి 10 లక్షల రూపాయలు మంజూరి అయినట్లు సర్పంచ్ మల్లేశం తెలిపారు.గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం జరిగిన మహిళా సంఘ సభ్యుల సమావేశములో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ఆశీస్సులతో నిధులు మంజూరి అయినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోదాని మహేష్,వార్డు సభ్యులు,మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

బదనకల్ గ్రామాన్ని గురువారం రోజున మండల ఎంపిడిఓ లచ్చాలు సందర్శించి డబుల్ బెడ్ రూంలను పరిశీలించారు.అనంతరం అంబేద్కర్ కాలనీలో అంగన్వాడీ కేంద్ర భవనానికి గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ భూమి పూజ చేసారు.ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ ఎనగంధుల సుమన్,అంగన్వాడీ సూపర్ వైజర్ అరవింద,కార్యదర్శి నవ్య,చంద్రం, మానస తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు : ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుధరూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఆడబిడ్డకు చీర కానుక పెట్టీ శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి లింగం ప్రణీత దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహప్రవేశం సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కొత్తపల్లి లింగం ప్రణీత కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కానుకగా చీర ను అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లో లబ్ది చేకూరాలని ఫేస్ రికాగ్నిజ్ ద్వారా సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.అనర్హులను తొలగించి అర్హులకు అందించడమే ముఖ్య లక్ష ్యం అన్నారు.గత ప్రభుత్వం గృహ లక్ష్మీ,గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం లో బేస్ మెంట్ వరకు పూర్తి అయిన వారికి 4 లక్షలు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులు అన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్ల డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజల సహకారం కూడా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు సర్పంచ్ శీలం సురేందర్,ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్, ఎంపీఓ వాసవీ,కార్యదర్శి అజయ్,మాజీ సర్పంచ్ లు ప్రభాకర్ మల్లేశం,సర్పంచ్ లు గోడిసెల గంగాధర్, సంగేపు మహేష్,మాజీ ఉప సర్పంచ్ మహేష్,వార్డు సభ్యులు,అర్బన్ మండల,గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు శ్రీకారం

**99 రోజుల అభివృద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి సమావేశం**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేయనున్న 99 రోజుల కార్యాచరణపై కొడిమ్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయత్ కార్యదర్శులు, సర్పంచ్‌లకు ప్రణాళిక వివరాలను మండల అభివృద్ధి అధికారిని స్వరూప తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 6 నుండి జూన్ 12 వరకు మొత్తం 99 రోజుల పాటు పది ప్రధాన థీమ్స్ కింద వివిధ శాఖల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల, పారదర్శక పరిపాలన లక్ష్యంగా ఈ కార్యక్రమాలు అమలు చేయబడతాయని పేర్కొన్నారు. మొదటి దశలో మార్చి 6 నుండి 15వ తేదీ వరకు పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైల్స్ క్లియరెన్స్ పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. గ్రామాలలో శుభ్రత చర్యలు చేపట్టి ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు పరిపాలనలో వేగం తీసుకురావడం ఈ దశ లక్ష్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సహకరించాలని ఎంపీడీవో కోరారు. ఈ సమావేశంలో ఎంపీఓ, ఏఈ (ఆర్‌డబ్ల్యూఎస్), మండల సిబ్బంది, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పీ.ఎం.శ్రీ బీర్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో క్విజ్ పోటీ పరీక్ష

**⬟విద్యార్థులకు బహుమతుల పంపిణీ**

**బీర్‌పూర్ ప్రభాత వార్త:**




జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రం లోని పీ.ఎం.శ్రీ ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జపాక సుదర్శన్ ఆధ్వర్యంలో పీ.ఎం.శ్రీ పథకంలో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీ పరీక్షలను నిర్వహించినట్టు ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ తెలిపారు. క్విజ్ పోటీలలో భాగంగా విద్యార్థులను నాలుగు గ్రూపులుగా విభజించి తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఈ.వి.ఎస్, మరియు కరెంట్ అఫైర్స్ జీకే 5 సబ్జెక్టులు వారిగా 50 ప్రశ్నలతో మొత్తం 50 మార్కులకు క్విజ్ పోటీ పరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు, ఈ పోటీ పరీక్ష ద్వారా విద్యార్థులలో దాగివున్న అంతర్గత సృజనాత్మకత నైపుణ్యాలు మరియు విద్యార్థుల జ్ఞాపకశక్తి ఎంతవరకు వున్నదో తెలుసుకోవడానికి, చదవడంలో పోటి తత్వాన్ని పెంపొందించడానికి మరియు విద్యార్థులకు భయం, ఫోబియా ను తొలగించడానికి క్విజ్ పరీక్షలు ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ తెలిపారు,అనంతరం ప్రథమ, ద్వితీయ స్థానంలో ప్రతిభ సాధించిన గ్రూప్ జట్లకు కంపాక్స్ బాక్స్ ,స్కూల్ అట్లాస్, ఎగ్జామ్ ప్యాడ్లు, నోట్ బుక్స్, బహుమతులు ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సముద్రాల శ్రీలత, ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి,బి.స్వరూప , బి.లలిత, జి. మోనిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్య గ్లోబల్ స్కూల్లో స్పోర్ట్స్ మీట్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**






జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ స్కూల్ లో "చాంపియన్స్ చాలెంజ్" పేరిట స్పోర్ట్స్ మీట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ సీఐ కరుణాకర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడతాయని అన్నారు. చిన్నప్పటి నుంచే చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో నైపుణ్యం సాధిస్తూ ముందుకు సాగితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించే అవకాశం ఉంటుందని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, స్థానిక సర్పంచ్ దావ తిరుపతి, పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మోనిక రావు, హరిచరణ్ తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## ఆది పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న మాజీమంత్రి

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో వెలసిన ఆది పెద్దమ్మ తల్లిని మాజీ మంత్రి, తాటిపర్తి జీవన్ రెడ్డి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించు కున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## లలితామత ఆలయంలో చండీ హోవనం

**-వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించిన**

**ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప**

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ పొలాసలో కొలువై ఉన్న 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంలో గురువారం చండీ హోవనం కార్యక్రమాన్ని వేద బ్రహ్మనోత్తములు శాస్త్రోక్తంగా నిర్వహించారు.బ్రహ్మశ్రీ తీగుళ్ల విషుశర్మ వైధిక నిర్వహణలో 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయ 3వ వార్షికోత్సవ వేడుకలను భక్తుల కోలాహలం మధ్య ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో విషు శర్మ నిర్వహణలో వేద బ్రాహ్మణులూ మాధవ్,భరత్,అజయ్ శర్మ,రాకేష్ మీశ్రా,రాధాకృష్ణ తదితరులు చండీ హోవనం ఘనంగా నిర్వహించారు.మొదటగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా సుహాసినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం రోజున లలితసాహస్ర నామ పారాయణం అనంతరం శివ పార్వతుల కళ్యాణం జరుగుతుందని ఫౌండరి చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య తెలిపారు.ఆలయంలో ఉత్సవాలు శ్రీమాన్ నంబీ వేణుగోపాల చార్య కౌశిక మంగళశాషణమూలతో బ్రహ్మశ్రీ తీగుళ్ల విషు శర్మ వైధిక నిర్వహణలో జరుగుతున్నాయని స్వరూప వివరించారు.ఈ కార్యక్రమంలో ఉటూరి కళ్యాణి,పాంపట్టి సులోచన,ఆది వనజ,పెద్ది అశ్విని,కటకం రమ,శిరీష,ఉటూరి అర్చన,స్వప్న,మహేందర్ మహేష్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో 'కెరీర్ గైడెన్స్,ఉపాధి కల్పనా కార్యక్రమం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:** జగిత్యాల,పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 'కెరీర్ గైడెన్స్ ,ఉపాధి కల్పనా కార్డ్ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉపాధి కల్పన అధికారి!!బి.సత్యమ్మ మాట్లాడుతూ,విద్యార్థులు డిగ్రీ స్థాయి నుంచే తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ఎంప్లాయిమెంట్ కార్డు ద్వారా లభించే ప్రయోజనాలను వివరిస్తూ,వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్న ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన కల్పించారు.కేవలం చదువు మాత్రమే కాకుండా,మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని,ప్రణాళికాబద్ధమైన శిక్షణతోనే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని ఆమె తెలిపారు.అనంతరం ఎంప్లాయిమెంట్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ధృవపత్రాలను అందజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొక్కుల రాజేందర్ ప్రసంగిస్తూ,విద్యార్థుల ప్రయోజనం కోసం ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పన కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్లు కుమారి ప్రసన్న, సదానందం,కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలి

## కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

ఈనెల 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు జిల్లాలో చేపట్టనున్న "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా, వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణకు జిల్లాలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై గురువారం కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు దశల్లో 99 రోజులపాటు "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సంసిద్ధం కావాలన్నారు. శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 16న మండల స్థాయి,మే 2న నియోజకవర్గ స్థాయి, మే 22న జిల్లాస్థాయిలో కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ సభల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేకూరుస్తున్న లబ్ధి, వివిధ పథకాల గురించి వివరించాలని తెలిపారు. శాఖల వారీగా 10 వారాలపాటు అమలు చేసే ప్రత్యేక కార్యాచరణను పరిశీలించి పలు సూచనలు చేశారు. శాఖల వారీగా 10 రకాల అంశాలతో 99 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి ప్రణాళిక శాఖ నోడల్ గా వ్యవహరిస్తుందని తెలిపారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైల్ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్-అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత మత్తు పదార్థాల నిర్మూలన, రైతు సంక్షేమం వ్యవసాయం, విద్య, యువత క్రీడలు, మహిళలు పర్యావరణం అంశాల్లో నిర్వహించిన కార్యక్రమాలపై యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ముఖ్య ప్రణాళిక అధికారి రామ్ దత్తారెడ్డి, జడ్పీ సీఈవో శ్రీనివాస్ జిల్లా అధికారులు





# అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

ఇంగ్లీష్ భాషతో కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయని, సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపును పొందగలుగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లి అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో బంగారు పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ తో విజయాలను సొంతం చేసుకోగలుగుతారని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రతి విద్యార్థికి అనివార్యమని అన్నారు. వివిధ స్థాయిలలో గుర్తింపు పొందడమే కాకుండా పటిష్టమైనటువంటి అవకాశాలను సొంతం చేసుకొని ఉన్నతమైన జీవితాన్ని గడపగలుగుతారని అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీష్ భాష పట్ల పట్టు సాధించాలని,కఠోర సాధన ద్వారా ధారళంగా మాట్లాడగలుగుతారని పేర్కొన్నారు.విద్యార్థులు అందరూ ఇంగ్లీష్ భాషలో పట్టు సాధించాలని,వాటిలోని విషయాల పట్ల సమగ్ర అవగాహనను పెంపొందించుకొని ముందంజలో నిలవాలని చెప్పారు.ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయినా సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ ఇంగ్లీషు ఒలంపియాడ్ లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు పతకాలు సాధించినట్లు వివరించారు..వివిధ పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపి పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు




# ఆస్తి పన్నుల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్

## 8 షాపులు సీజ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

నగరంలో ఆస్తి పన్ను బకాయిలు ఉన్న మొండి బకాయిదారులపై నగరపాలక సంస్థ కఠిన చర్యలు చేపట్టింది. పన్నులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వ్యాపార సంస్థలపై సీజ్ చర్యలు తీసుకుంటూ పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నుల వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతున్న నేపథ్యంలో, డివిజన్ల వారీగా నియమించిన ప్రత్యేక బృందాలు నగరవ్యాప్తంగా పర్యటించి పన్నుల వసూళ్ల చేపట్టాయి. పన్నులు చెల్లించని మొండి బకాయిదారుల ఆస్తులను గుర్తించి వాటిపై సీజ్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పలు వ్యాపార సంస్థలను సందర్శించి, పన్నులు చెల్లించని బకాయి దారుల దుకాణాలను తాళం వేసి సీజ్ చేయించారు. టాప్ 100 మొండి బకాయిదారుల జాబితా ప్రకారం వారికి రెడ్ నోటీసులు జారీ చేసి, నిర్దేశిత గడువులోగా పన్నులు చెల్లించని పక్షంలో దుకాణాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వానికి చెందిన ప్రాపర్టీలకూ పన్నుల బకాయిలు ఉన్నట్లయితే వాటికీ నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూచించారు. టాప్ డిఫాల్టర్లను లక్ష్యంగా చేసుకుని డివిజన్ వారీగా బృందాలు పన్నుల వసూళ్లను మరింత వేగవంతం చేయాలని తెలిపారు.నోటీసుల గడువు పూర్తైనప్పటికీ పన్నులు చెల్లించని దాదాపు ఎనిమిది మంది మొండి బకాయిదారుల షాపులను ఇప్పటికే సీజ్ చేసినట్లు కమిషనర్ వెల్లడించారు. నగర ప్రజలు సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





కరీంనగర్ వార్త

# రోడ్డు ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

నగరంలోని ప్రజా రహదారుల ఆక్రమణలపై,కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మాజీ కార్పొరేటర్, న్యాయవాది ఎ.వి.రమణ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. నగర అభివృద్ధికి బాధ్యత వహించాల్సిన ప్రజాప్రతినిధులపై ఆరోపణలు రావడం ఆందోళనకరమని పేర్కొన్నారు.నగరంలోని ఓ డివిజన్ కుటుంబ సభ్యులు రాంచంద్రాపూర్ కాలనీలో 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించారనే ఆరోపణలపై గతంలో మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. భగత్ నగర్‌లోనీ ఓ కార్పొరేటర్ పూర్వ కార్యాలయం 30 ఫీట్ల రోడ్డుపై నిర్మించబడిందని,ఆ రోడ్డు ఆక్రమణపై విచారణ జరపాలని పిర్యాదులో కోరారు.ప్రజా రహదారులు అందరికీ సాధారణ హక్కు అని, ఆక్రమణలు ఉన్నట్లయితే చట్టపరంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్,మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు ఆ ప్రకటనలో తెలిపారు

# మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనఖీ...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలోని



ప్రాథమికోన్నత పాఠశాల లో మధ్యాహ్నం భోజనం ను తిమ్మాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రతి రోజు మేను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని వంట కార్మికులకు సూచించారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.యం డి యం కు ప్రత్యేక రిజిస్టర్ పెట్టి ప్రతి రోజు విద్యార్థుల హాజరు వివరాలు నమోదు చేయాలని, ప్రతి రోజు మధ్యాహ్న భోజనం ను, ప్రధానోపాధ్యాయులు రుచి చూసిన తరవాత విద్యార్థులకు అందించాలని సూచించారు.

# విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

తిమ్మాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ 10వ తరగతికి చెందిన 25 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్స్, స్కేల్స్ పంపిణీ చేసి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భూపతి, ఉపాధ్యాయులు జంగిలి అశోక్, స్వామి, వనిత, సుమతి, రాజేంద్రప్రసాద్, భూలక్ష్మి, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## ఏఐ ల్యాబ్ క్లాసులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో గురువారం ఏఐ ల్యాబ్ క్లాస్ లను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు నూతన అధునాతన టెక్నాలజీతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష ్యంగా తీసుకున్న విద్యా సంస్థల యజమానులు ఎఐ ల్యాబ్ క్లాస్ లు తీసుకువచ్చి విద్యార్థిని విద్యార్థులకు మంచి విజ్ఞానాన్ని అందిస్తున్న సెయింట్ జోసెఫ్ పాఠశాల కరస్పాండెంట్ వై సునీల్ కుమార్ కు అభినందనలు తెలిపారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ..

### పౌష్టికాహారం తీసుకోవాలి: డాక్టర్ నాగరాజు..

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నాగరాజు, ప్రభాకర్, మానస పాల్గొని విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థినులకు సాధారణ జ్వరం, దగ్గు, రక్తహీనత, కంటి సమస్యలకు



సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యతపై వైద్యులు అవగాహన కల్పించారు. అవసరమైన విద్యార్థినులకు ఉచితంగా మందులు మరియు మల్టీవిటమిన్ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ, "విద్యార్థి దశలో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యం. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా విద్యార్థులు చదువుపై మరింత ఏకాగ్రత చూపగలరు" అని పేర్కొన్నారు. విద్యార్థినులు కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న అనారోగ్య సమస్య తలెత్తినా వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీని నెరవేర్చిన వార్డు సభ్యుడు రాజు...

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:

జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామపంచాయతీ 1వ వార్డ్ సభ్యుడిగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి



గెలుపొందిన 1వ వార్డ్ సభ్యుడు ఎర్ర రాజు తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేశాడు. అతడు పెట్టిన మేనిఫెస్టోలో భాగంగా 2వ వార్డుకు చెందిన ముత్యాల శ్రీనివాస్ రంజిత కుమార్తె ముత్యాల అక్షయ వివాహానికి ఒక అన్నగా రూ 5016 ఆర్థిక సాయం గా అందజేసి తన హామీని నెరవేర్చాడు. ఇలాగే తమ ఒకటవ వార్డులో జరిగే కార్యక్రమాల్లో ముందు ఉంటానని ఒకటో వార్డు అభివృద్ధి కోసం ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు తో పాటు ఒకటవ వార్డు ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి ఏ అవసరం వచ్చినా తను ముందుంటానని ఈ సందర్భంగా ఎర్ర రాజు తెలిపారు.

## సమస్యల పరిష్కారం దిశగా 5వ వార్డు కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్...

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ 5వ వార్డ్ కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల దిశగా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులతో మమేకమై వార్డు సమస్యలను పరిష్కరిస్తున్నారు. గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి వార్డులోని సమస్యలపై దృష్టి పెట్టి అన్నిటిని ఒక్కొకటిగా పరిష్కరిస్తున్నారు. ముఖ్యంగా రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు పవిత్రంగా ఉపవాస దీక్షలు గడుపుతున్న సందర్భంలో రైల్వే ట్రాక్ పక్కన ఉన్న మసీదు పరిసర ప్రాంతాల దగ్గర ఉన్న మట్టి కుప్పలను మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి జేసీబీ ప్రోక్లిన్ సహాయంతో మట్టిని ట్రాక్టర్లతో బయటకు తరలించినట్టు మసీదు పరిసర ప్రాంతాలు అన్నిటిని మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించడం తో పాటు మజీద్ దగ్గర స్ట్రీట్ లైటింగ్ వేయించడం జరిగింది. అలాగే ప్రధానంగా పిట్టల వాడకు నిత్యము రోజు వచ్చే త్రాగునీరు పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతుండగా వాటిని




మున్సిపల్ ఏఈ వికాస్ తో మాట్లాడి తక్షణమే పైప్ లైన్ పగిలిన ప్రాంతంలో మరమ్మత్తులు చేయించారు. నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పనిచేసినట్లు వార్డు ప్రజలు తెలిపారు. కౌన్సిలర్ వెంట యూత్ నాయకులు ఎలగందుల రాజేష్. రాయిళ్ళ సాయికుమార్ రోమల రాజ్ కుమార్ దాసరి రామ్మూర్తి, జమీర్. అక్బర్ షా. అబ్బాస్. సప్పిడి రాజయ్య మున్సిపల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ మహేష్. జవాన్ రాజు. పిట్టర్. వాటర్ బాయ్. మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ ఈటెల....

వీణ వంక,ప్రభాత వార్త:

వీణ వంక మండలం మామిడాల పల్లి గ్రామం లో రెండు రోజులుగా శ్రీ పార్వతి రాజ రాజేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ వార్సికోత్సవ



ఉత్సవాలకు గురువారం మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. దీనికి ముందు ఆలయ కమిటీ, గ్రామస్థులు పూర్ణకుంభం తో ఆయనకు ఘన స్వాగతం పలికారు .ఇదిలా ఉండగా మండల లోని చల్లూరు గ్రామములో నూతనంగా నిర్మించబడి ద్వితీయ వార్సికోత్సవం పూర్తిచేసుకున్న మహాగణపతి ,సిద్దేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు ఈ కార్యక్రమములో అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, బీజేపీ నేతలు పెద్ది మళ్ళా రెడ్డి, ఎ నగంటి శ్రీనివాస్, రాజారాం గౌడ్, కళ్లేపు సదాశివ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు



# హుజూరాబాద్ వార్త



## హుజూరాంబాద్ మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకులు, కమిటీ సభ్యులు గురువారం హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసినిని మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం ముఖ్య సలహాదారులు కౌన్సిలర్



వర్ధినేని రవీందర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో చైర్మన్‌ను శాలువాతో సత్కరించి, పూల మొక్కను, సంఘం యొక్క నూతన డైరీని అందజేశారు. ఇదే క్రమంలో చైర్మన్ సమక్షంలో ముఖ్య సలహాదారులు రవీందర్ రావుని కూడా సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె సానుకూలంగా స్పందించారు. సమస్యలను వెంటనే మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం తరపున ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మార్త రవీందర్, కార్యదర్శి పేరాల లక్ష్మణ రావు, వైస్ ప్రెసిడెంట్ ఈవిఆర్ నర్సయ్య, కోశాధికారి అల్లకొండ బాపురెడ్డి, సలహాదారులు ఎం. రాజమౌళి, పబ్లిసిటీ కార్యదర్శులు పి. సమ్మిరెడ్డి, ఎన్ఆర్. కుమార్, కె. కొమురయ్య, ఎం. ఈశ్వరయ్య, పుల్లస్వామి, గడ్డం సదానందం, కమిటీ సభ్యులు అపరాధ శీను, అపరాధ రవీందర్, నర్సింగం, బీజీ రాజులు, నక్క సత్యం, జిఎం రెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్.ఎస్.సి ఇంటర్నల్ మార్కుల లిస్టులు సమర్పించాలి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

త్వరలో జరగనున్న 10వ తరగతి పరీక్షలు రాయబోవు విద్యార్థిని, విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల లిస్టులను ఈనెల 6వ తేది శుక్రవారం హుజూరాబాద్ ఎంఆర్సీ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు సమర్పించాలని హుజూరాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్ అన్నారు. హుజూరాబాద్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూళ్లలో ఎస్.ఎస్.సి పరీక్షలు రాయబోయే పిల్లల ఇంటర్నల్ మార్కులను తనిఖీ చేసే టీములు ఇటీవల పాఠశాలలను తనిఖీ చేశారని అన్నారు. వారు తనిఖీ చేసిన లిస్టులను ఆన్ లైన్ లో కన్ఫామ్ చేసి రెండు సెట్లను కవరింగ్ లెటర్ కలిపి ఎమ్మార్సీ లో ఇవ్వాలని ఆయన అన్నారు.

## అంగన్వాడీల బలోపేతానికే ఆరోగ్యలక్ష్మి....

### సర్పంచుల ఫోరం అధ్యక్షుడు.

వీణ వంక,ప్రభాత వార్త:

అంగన్వాడీల బలోపేతానికే ఆరోగ్యలక్ష్మి ్మనీ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టాయనీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ గేల్లు శ్రీనివాస్ అన్నాడు. గురువారం వీణ వంక మండలం లోని లస్మక్కపల్లి గ్రామములో నీ అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మీ ్మ నూతన కమిటీ ఆధ్వర్యములో అంగన్వాడీ పిల్లలకు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ,ఉప సర్పంచ్ దాసారపు శ్రీనివాస్ తో పాటు పాలక వర్గ సభ్యుల చేతుల మీదుగా యూనిఫాం, అన్న ప్రాస న,లబ్ది దారులకు టి హెచ్ ఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ప్రీ స్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు, పాలు, పౌష్టికాహారం, బాలామృతం, కురుకురేలను అందిస్తూ మహిళల ఆరోగ్య సంక్షేమానికి కృషిచేస్తుందని అన్నారు. గ్రామ ప్రజలు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మల్లీశ్వరి, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.



# సింగరేణిలో సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె

### ఏఐటియుసి కేంద్ర కమిటీ హెచ్చరిక



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నాయకులు హెచ్చరించారు. గురువారం గోదావరిఖనిలో నిర్వహించిన ఏఐటియుసి కేంద్ర కమిటీ సమావేశంలో అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడారు. నవంబర్ 2024, మార్చి 2025లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో అంగీకరించిన పలు డిమాండ్లను యాజమాన్యం అమలు చేయడం లేదని ఆరోపించారు. స్వంత ఇంటి పథకం, పెర్క్స్‌పై ఆదాయ పన్ను చెల్లింపుల అంశాలపై సర్క్యులర్లు జారీ చేయకుండా కార్మికులను మోసం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏసీబీ కేసుతో సంబంధం లేకున్నా మెడికల్ బోర్డు నిర్వహణను నిలిపివేయడం వల్ల అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంవత్సరాలుగా దరఖాస్తు చేసుకున్నవారిని మెడికల్ బోర్డుకు పిలవకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మారుపేర్ల సమస్యను రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందని చెప్పి యాజమాన్యం నిరక్ష్యం చేస్తున్నదని, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పించడంలో ఆలస్యం జరుగుతోందని తెలిపారు. జనరల్ సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికుల నుంచి జీతం రికవరీ చేస్తామని జారీ చేసిన ఆదేశాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలన్నారు. సింగరేణికి కొత్త గనులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం సంస్థను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణలో ఉన్న కొత్త గనులను వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా సింగరేణికే కేటాయించాలని కోరారు. మైనింగ్, క్లరికల్, ట్రేడ్స్‌మెన్‌ల సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లపై యాజమాన్యం స్పందించకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, అవసరమైతే సమ్మెకు పిలుపునిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వైవీ రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, కే.వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు అక్బర్ అలీ, కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## ప్రశాంతంగా ముగిసిన ఏడవ రోజు ఇంటర్ పరీక్షలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం ఏడవ రోజు పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాథమెటిక్స్ 1బి, జంతు శాస్త్రం, చరిత్ర సబ్జెక్టులకు సంబంధించి జరిగిన ఈ పరీక్షకు మొత్తం 4306 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 4176 మంది హాజరయ్యారని వివరించారు. 130 మంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో ఏడవ రోజు 96 శాతం హాజరు నమోదైనట్లు పేర్కొన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా అధికారి ఆ ప్రకటనలో వెల్లడించారు.

## శ్రామిక మహిళల ఉపాధి హక్కుల కోసం పోరాటం

**ఎన్టీపీసీ, ప్రభతవార్త:**



శ్రామిక మహిళల ఉపాధిపై కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా, ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తున్న విధానాలను ఖండిస్తూ మార్చి 1 నుంచి 8 వరకు జరుగుతున్న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే జ్యోతీ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎన్టీపీసీ లో వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శ్రామిక వర్గ మహిళలపై పనిభారం పెంచుతూ కార్పొరేట్లకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కోతలు విధించడం వల్ల మహిళలు, దళితులు, ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. పథక వ్యయాన్ని 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రాలు భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్, పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు కే సమ్మక్క, సరోజన ,సరూప, సూర్యావతి వెంకటమ్మ పుష్ప , ఓదమ్మ. సంధ్య. సరస్వతి. రాజామణి. రాజేశ్వరి శంకరమ్మ. సుశీల. పోచమ్మ తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు

# జిల్లాలో మార్చి 6 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్

### -కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం 99 రోజుల కార్యాచరణ అమలుపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష మార్చి 6 నుంచి 15 వరకు గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. డిసిపి రాం రెడ్డితో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో జూన్ 12 వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే 99 రోజుల ప్రణాళికలో భాగంగా ముందస్తుగా పారిశుధ్య నిర్వహణ, ఫైల్ క్లియరెన్స్ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైల్స్ 10 రోజుల్లో పూర్తి చేయాలని, పాత ఫర్నీచర్ తొలగించాలని, వీటిపై ఆకస్మిక తనిఖీలు ఉంటాయని స్పష్టం చేశారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు ఫీల్డ్ లెవల్ తనిఖీలు చేస్తూ రోడ్లపై చెత్త లేకుండా చూడాలని, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేస్తూ పబ్లిక్ ప్లేసెస్ పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయి నుంచి జూన్ 2న రాష్ట్ర స్థాయి వరకు జరిగే వివిధ సమావేశాల ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రతి వారం హెల్త్, వ్యవసాయం, విద్య, మహిళా సంక్షేమం వంటి శాఖల వారీగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ సోలార్ ప్యానెల్స్‌పై అవగాహన కల్పించాలని, అధికారులు వారంలో ఒకరోజు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 22వ డివిజన్‌లో ఉపశమనం



**గోదావరిఖని ,ప్రభాతవార్త:** పట్టణంలోని 22వ డివిజన్‌లో కొంతకాలంగా ప్రజలను ఇబ్బంది పెట్టిన కోతుల బెడదకు పరిష్కారం దొరికింది. డివిజన్ కార్పొరేటర్ కన్నూరి భాగ్యలక్ష్మి ౖ శంకరన్న ప్రత్యేక చర్యలు చేపట్టడంతో కోతులు పారిపోవడంతో ప్రజలకు ఉపశమనం లభించింది. ఇళ్ల పైకప్పులపైకి ఎక్కడం, చిన్నారులను భయపెట్టడం, ఆహార పదార్థాలు లాక్కోవడం వంటి ఘటనలతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సమస్యను గుర్తించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకున్నారు. ఫలితంగా కోతుల సంచారం తగ్గి, కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని సమస్యను పరిష్కరించారని అభినందించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని కార్పొరేటర్ కన్నూరి భాగ్యలక్ష్మి ౖ శంకరన్న తెలిపారు.

# పట్టణ అభివృద్ధికి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక

### పరిసరాల పరిశుభ్రత, అమృత్ పైప్‌లైన్ పనులపై చర్చ

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణాల్లో అమలు చేయనున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై గురువారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో మార్చి 6 నుండి 12 వరకు చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించారు. వార్డుల వారీగా పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్లను పూర్తి చేయడం, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా తాగునీటి ఎద్దడి సమస్యలను పరిష్కరించడం, అమృత్ పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయడం వంటి అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించారు. అలాగే చెరువుల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం, పబ్లిక్ టాయిలెట్లను శుభ్రపరచడం, ఇంటి పన్నుల వసూలును వేగవంతం చేయడం, కాలం చెల్లిన వాహనాలు, ఇతర వస్తువులను తొలగించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి పురోగతికై ప్రతి ఒక్కరు పాటు పడాలి

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:** మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శాఖ వారు నిర్వహిస్తున్న మూడవ విడత వార్డు సభ్యుల శిక్షణా తరగతులో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన వార్డు సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీమతి ఎన్. సావిత్రి, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ డీసీపీ యూనిట్ శ్రావణ్ లు మాట్లాడుతూ మహిళల రక్షణ కై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చాయని వాటి పై ప్రతి ఒక్కరుఅవగాహనపెంచుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం ను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ లు 1098, 181, 14567, 155326, 15100 ల గురించి వివరించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఎంపీడీవో రామ్ మోహన్ చారి ఎం పి ఓ ఆరిఫ్, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# సివిల్ రైట్స్ డే నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం...

## నిబంధనల ప్రకారం సివిల్ రైట్స్ డే నిర్వహించాలి..

## బీర్ పూర్ మండల మాల సంఘం.

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినోత్సవం) నిర్వహణలో అధికారులు తీవ్ర నిరక్ష ్యల్ల వహిస్తున్నారని బీర్ పూర్ మండల మాల సంఘం నాయకులు ఆరోపించారు. ఈ మేరకు గురువారం మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) సుజాత కి మాల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాల సంఘం ప్రధాన కార్యదర్శి ఉయ్యాల కిషన్ మాట్లాడుతూ.. కులాల మధ్య సఖ్యత పెంచడానికి, ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, దూషణలను అరికట్టడానికి మరియు వారి హక్కుల పట్ల అవగాహన కల్పించడానికి ప్రభుత్వం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందన్నారు. అయితే, మండలంలోని అధికారులు ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని , సివిల్ రైట్స్ డే ను నామమాత్రంగా నిర్వహిస్తున్నారని వినతి పత్రం ద్వార పేర్కొన్నారు. గ్రామాలలో సివిల్ రైట్స్ డే నిర్వహించే ముందు రోజు చాటింపు వేయించడం లేదని, గ్రామం మధ్యలో సభలు నిర్వహించకుండా కేవలం హరిజన వాడలకే పరిమితం చేస్తూ తూతూ మంత్రంగా ముగిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా గ్రామాలలో నిర్వహిస్తున్న సివిల్ రైట్స్ డే కార్యక్రమాలకు అధికారుల గైర్హాజరు అవుతున్నారని ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాల్సి ఉండగా, కేవలం గిరిధవర్, జీపీఓలు మాత్రమే హాజరవుతు, మిగిలిన ఉన్నతాధికారులు ముఖం చాటేస్తున్నారని పేర్కొన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలలోనిబంధనల ఉల్లంఘన జరుగుతుందని నిబంధనల ప్రకారం అన్ని కుల సంఘాల సభ్యులతో కలిసి గ్రామ మధ్యలో సభ నిర్వహించి, సహపంక్తి భోజనాలు చేయాలన్న నిబంధనను ఎక్కడా అమలు చేయడం లేదని వినతిపత్రంలో తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని శాఖల అధికారుల సమక్షంలో పారదర్శకంగా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, దళితుల హక్కుల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు ఇంద్రాల తిరుపతి, ఉయ్యాల స్వామి, పిప్పల రవీందర్, కే వేణు, బంద్ర మల్లేష్, పాముల చిన్న మల్లేష్, పిప్పల గంగాధర్, దూట రాకేష్ మరియు వివిధ గ్రామాల మాల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఐ సస్పెన్షన్‌కు డిమాండ్

## న్యాయవాదుల నిరసనకు కోరుకంటి చందర్ సంఘీభావం

గోదావరిఖని, ప్రభాతవార్త:

న్యాయవాదిని అవమానపరిచిన గోదావరిఖని వన్‌టౌన్ సీఐను వెంటనే సస్పెండ్ చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. స్థానిక న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయరక్షణ కోసం పనిచేసే న్యాయవాదులకే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. న్యాయవాదిని అవమానపరిచి బెదిరించిన ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. గత 20 రోజులుగా న్యాయవాదులు నిరసనలు చేపడుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం బాధాకరమని విమర్శించారు. ఎమ్మెల్యే బాధ్యత తీసుకుని సీఐతో క్షమాపణ చెప్పించి, వెంటనే సస్పెన్షన్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రామగుండంలో పోలీసు రాజ్యం నడుస్తోందని, దీనిపై పోలీసు కమిషనర్ స్పందించాలని అన్నారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, న్యాయవాదుల గౌరవాన్ని కాపాడే వరకు నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రిలే నిరాహార దీక్షల్లో మార్కాపురి తిలక్, గూడెపు వెంకటేష్, ఎస్. రామకృష్ణ, అఖిల్ కుమార్, నిఖిల్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధురాలి దారుణ హత్య

రామడుగు, ప్రభాత వార్త,:



మండల కేంద్రంలో వృద్ధురాలు హత్యకు గురైన సంఘటన గురువారం గ్రామంలో సంచలనం రేకెత్తించింది గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఈరెళ్ల గౌరమ్మ 58, కొమురయ్య దంపతులకు ఇద్దరు కొడుకులు పెద్దకొడుకు మహేష్ ఇటీవల దుబాయ్ నుంచి రావడంతో పెళ్లి సంబంధం కుదిరింది. మరో రెండు రోజుల్లో పెద్ద కుమారుడి వివాహ సంబరాలు ఉన్న ఆ కుటుంబంలో విషాదం నెలకొంది గురువారం ఇదే గ్రామంలో వారి బంధువుల పెళ్లిళ్లు ఉండడంతో భర్త కొమురయ్య పెళ్లిళ్లకు హాజరై వచ్చేసరికి గౌరమ్మ ఇంట్లో దిగత జీవిగా పడి ఉండడంతో భయాందోళనకు గురై చుట్టుపక్కల వారికి సమాచారం అందించారు. వెంటనే వారు స్థానిక పోలీసులకు సమాచారం అందివగా చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్ ఎస్సై కే రాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. హత్యకు దారి తీసిన కారణాలు ఏంటని దర్యాప్తు చేస్తున్నారు శవ పంచనామ అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు మహేష్ చిన్న కుమారుడు అనిల్ కలరు.

# ఘనంగాసాయి బాబాఆలయ తృతీయ వార్షికౌత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ మేరకు నగర సంకీర్తన, పల్లకీ సేవా, అన్నప్రసాదం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పురపాలక సంఘం ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని సన్మానించారుమున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ లను ఘనంగా సన్మానించారు. పురపాలక సంఘం కౌన్సిలర్లు కొట్టే అశోక్ చిల్లఅర్చన శ్రావణ్ కుమార్ కన మల్ల రాజశేఖర్ వడ్లూరి అనూష శ్యామ్ కుమార్ ఒలుగొత్తుల సురేష్ రాజన్నల రాజు కొత్త సుమలత గంగారెడ్డి పిట్టల వెంకటేష్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ జిట్టా మంగ కుమార్ గుర్రం రాజేందర్రెడ్డి గుర్రం సుజిత్ రెడ్డి తదితరులను సాయిబాబా ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారుకమిటి సభ్యులు డోలిరాజయ్య, దండె లింగన్న, దూస రాము, కటకం మల్లిఖార్జున్, కొల్లూరి అనందం, తాటిపెల్లి అంజయ్య,, గుర్రం చంద్రారెడ్డి, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, దూస లక్ష్మీనర్సయ్య, పిట్టల లచ్చన్న, బ్రాహ్మణపెల్లి నాగరాజా చారీ, గుర్రం రవిందర్ రెడ్డి, కొత్తపెల్లి శ్రీనివాస్, రాజన్న, తాటికొండ మారుతి సేవా సమితి సభ్యులు దండె లావణ్య, దూస లావణ్య, కటకం రమాదేవి, బ్రాహ్మణపెల్లి, లత వెంగళ భారతి, కొత్తపెల్లి మంజుల, తాటికొండ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో 21న మృతి తిరిగి శవపరీక్ష

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్ర నివాసులైన కనికి రెడ్డి బాపు (రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది సింగరేణి రిటైర్మెంట్ అయినా కనికిరెడ్డి బాపు వ్యవసాయం పనులు చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారు గత నెల ఫిబ్రవరి 21న వ్యవసాయ పనుల కోసం పొలానికి వెళ్లిన బాపు పొలంలో పడిపోయి ఉన్నాడని పక్క భూమి యజమాని మల్లారెడ్డి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు అక్కడికి వెళ్లి చూడగా బాపు కదలకుండా ఉండటంతో గుండెపోటుతో మృతి చెందినట్లు భావించి మృతదేహాన్ని పొలంలోనే పూడ్చి పెట్టారు అయితే అరికాలిలో ధీరుడు గాయం కనిపించడంతో మృతుడి భార్య రాజమల్లమ్మ అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు దీంతో ఓదెల తహసీల్దార్ సమక్షంలో పంచనామ నిర్వహించి ఫోరెన్సిక్ ప్రొఫెసర్ శ్రీలత బృందంతో శవ పరీక్ష చేయించినట్లు అలాగే నివేదిక ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోత్కపల్లి ఎస్ఐ దికొండ రమేష్ తెలిపారు

# చొప్పదండి వార్త

# కొండగట్టు ఆలయానికి వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ ప్రారంభం

మల్యాల / ప్రభాత వార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు, కొండగట్టు ఆలయ అదనపు బాధ్యతలు చేపట్టిన ఈ వో రమాదేవి గురువారం ఆలయ అర్చకులు తో కలిసి స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు మజ్జిగను అందజేశారు, వేసవి కాలం మొదలైనందున భక్తుల సౌకర్యం మజ్జిగను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు, అంతేకాకుండా ఈ కార్యక్రమం కు దాతలు కూడా సహకరించాలని, ఆలయం ఆధ్వర్యంలో కూడా కొనసాగిస్తామన్నారు, అనంతరం ఆలయంలో పారిశుధ్య వీఐపీ పార్కింగ్ టికెట్ కౌంటర్లు ముఖ్య బుకింగ్ కేంద్రాలు ఆలయ పరిసరాలను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎదురు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు, ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగులతో కూడా మాట్లాడి ఆలయంలో నెలకొన్న సమస్యలు ,పరిష్కారం పై చర్చించారు, కార్యక్రమంలో ఆలయ ఏఈఓ హరిహరనాథ్, ప్రధాన అర్చకులు చిరంజీవి, రామకృష్ణ సూపర్డెంట్ సునీల్ పాల్గొన్నారు,

# పరిచారిక అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం లో పరిచారిక పోస్టుల భర్తీ కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహించిన అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైన ముగ్గురు అభ్యర్థులకు గురువారం కొండగట్టు ఆలయ ఈవో రమాదేవి నియామక పత్రాలను అందజేశారు, ఈ సందర్భంగా ఎంపిక కాబడిన హరికృష్ణ ప్రసాద్, అరుణ్ కుమార్ ,గోపిలకు నియామక పత్రాలను ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, చిరంజీవి సమక్షంలో అందజేశారు, ఆలయ ఏఈఓ హరిహరనాథ్, సూపరిండెంట్ సునీల్ పాల్గొన్నారు,

# రాజారంలోఎన్ హెచ్ రోడ్డు విస్తరణ పై అవగాహన

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం రాజారం గ్రామంలో గురువారం నేషనల్ హైవే రోడ్డు విస్తరణ లో భూములు కోల్పోతున్న వారికి జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బిఎస్, లతా ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఎన్ హెచ్ 563రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న పలువురికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు, నష్టపరిహారం కోసం భూముల వివరాల నమోదు, సంబంధిత భూముల ధ్రువపత్రాలు అందజేత , పలు సందేహాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు, రాజారం గ్రామ సర్పంచ్ గుర్రం విజయ్, మల్యాల తహసిల్దార్ వసంత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి జిపిఓ ప్రవీణ్ పాల్గొన్నారు,



# ఘనంగా ప్రారంభమైన శివ కళ్యాణ మహోత్సవాలు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం శివ కళ్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శివ కళ్యాణ వేడుకలను ఆలయ విస్తరణ పనుల నేపథ్యంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా నిర్వహిస్తున్నారు. ఉదయం స్వస్తి పుణ్యాహవచనం, అంకురార్పణ, దేవతా ఆహ్వానం, చండీ ప్రతిష్ట వంటి పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయ పార్కింగ్ ప్రాంగణంలోని శివార్చన వేదికపై స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. ఆదివారం సాయంత్రం రథోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. సోమవారం అవబృతం, ఏకాదశ ఆవరణాలతో శివ కల్యాణ మహోత్సవాలు



ముగియనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎల్.రమాదేవి యాగశాలను సందర్శించి, అర్చకులు, వేద పండితులకు వర్ని సమర్పించారు.

# వేములవాడ వార్త

## వార్డు సభ్యుల శిక్షణకు స్పందన కరువు

ప్రభాతవార్త కోనరావుపేట:





కోనరావుపేట మండలకేంద్రంలో కొనసాగుతున్న వార్డు సభ్యుల శిక్షణ నామమాత్రంగా మారింది. కోనరావుపేట మండలకేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నుంచి వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మండలంలోని మొత్తం 28 గ్రామాలుండగా 14 గ్రామాలకు చెందిన 118 వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అయితే ఈ శిక్షణా తరగతులకు వార్డుసభ్యులనుంచి స్పందన కరువైంది. అధికారుల ప్రచారలోపం కారణంగా వార్డు సభ్యుల హాజరుశాతం తగ్గుతుందన్న అభిప్రాయం. వ్యక్తం చేస్తున్నారు.

## నేడు రాజన్న లగ్గం

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ఆవరణలోని శివార్చన వేదిక వద్ద నేడు శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కల్యాణం జరుగనుంది. స్వామివారి కల్యాణానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 10గంటల యాభై నిమిషాలకు అద్దాల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఆది దంపతుల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ప్రధాన హోమ సప్తపది, లాజా హోమం, ఔపాసనం, స్థానిక జంగమయ్యలతో శరభగజ్జెల కార్యక్రమంతోపాటు బలిహరణం కార్యక్రమాలు జరుగుతాయి. రాత్రి 8గంటలకు పెద్ద సేవలో ఆది దంపతులను అందంగా అలంకరించి శోభయాత్ర నిర్వహించనున్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

– వేములవాడ లాడ్జ్ నిర్వాహకులకు పోలీసుల హెచ్చరిక

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ టౌన్ పరిధిలోని లాడ్జిలు, వసతి గృహాల నిర్వాహకులతో గురువారం పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించి, భద్రతా పరమైన అంశాలపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతు ప్రతి లాడ్జ్‌తో వచ్చే అతిథుల పూర్తి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయడంతోపాటు వారి ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా సేకరించి భద్రత పరచాలని ఆదేశించారు. ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు మైనర్లకు తల్లిదండ్రులు లేదా సంరక్షకులు లేకుండా గదులు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. లాడ్జ్ ప్రాంగణాల్లో సీసీ కెమరాలు ఏర్పాటు చేసి రికార్డింగ్‌ను భద్రపరచాలని, గదుల్లో మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. నిబంధనలు, పోలీసు సూచనలకు సంబంధించిన బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని, ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వేములవాడ టౌన్ పోలీసు సిబ్బంది, లాడ్జ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## నేడు చందుర్తిలో మెగా వైద్య శిబిరం

చందుర్తి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేసినట్లు చందుర్తి వైద్యాధికారి వేణుమాధవ్ తెలిపారు, ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించనున్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లా లో చందుర్తిలో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ప్రారంభించనున్నారు, ఈ సందర్భంగా అన్ని రకాల వ్యాధులకు ప్రముఖ వైద్యులచే వైద్య పరీక్షలు చేయనున్నారు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి పిలుపునిచ్చారు.

## కోతుల బెడదా.. తీరేను చింత

ఊరికిచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్

కొలనూరు లో కోతుల పట్టివేత

ఎన్నికల హామీ నెరవేర్చిన వైనం

హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: కొన్ని ఏళ్లుగా కోతుల బెడదతో సతమతమవుతున్న ప్రజలకు ఊరట లభించింది. సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందితే కోతుల చింత తీరుస్తామని హామీ ఇచ్చిన సర్పంచ్ జలగం అరవిందరావు కోతులను పట్టించి అటవి ప్రాంతంలో వదిలిపెట్టగల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో గురువారం కోతులను పట్టి బోన్ లో వేశారు. ఎన్నికల సమయంలో తనను సర్పంచ్ గా గెలుపొందితే ఎన్నో రోజులుగా కోతులతో ఇబ్బంది పడుతున్న



ప్రజల చింతను తీరుస్తామని హామీ ఇచ్చి అరవిందరావు నెరవేర్చాడు. రూ. వేలల్లో ఖర్చు చేసి ఇతర ప్రాంతం నుంచి కోతుల పట్టి వ్యక్తులను గ్రామానికి తీసుకువచ్చి దాదాపు 100 కోతులను పట్టి దూర అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరవిందరావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడంతో చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు కావలసిన మెరుగైన సేవలు అందిస్తూ, ప్రజల మన్ననలను పొందేలా శాయశక్తుల కృషి చేస్తామన్నారు.

## అధికారుల కళ్ల ముందే ప్రజాధనం వృథా

రాజుల పైసా రాళ్లపాలు.. మూడేళ్లుగా కుంటలోనే బోరు మోటర్..

ప్రభాతవార్త కోనరావుపేట:



అధికారుల కళ్ళముందే ప్రజాధనం వృధా అవుతున్న పట్టింపే లేదా. అధికారుల నిర్లక్ష్యమా..కోనరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న కుంటలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరు మోటార్ మూడేళ్లుగా నిరుపయోగంగా పడి ఉండటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రతిరోజూ అదే మార్గంలో తిరిగే మండల పరిషత్ అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఈ పరిస్థితిని గమనిస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం గత ప్రభుత్వం ఆడిటోరియం నిర్మాణం కోసం ఈ బోరు మోటార్‌ను అమర్చింది. అయితే భారీ వర్షాల కారణంగా పైపులు కుంటలోకి కొట్టుకుపోయి మోటార్ పనికిరాని స్థితికి చేరింది. అప్పటి నుంచి ఇప్పటివరకు దాన్ని పైకి తీయకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడం ప్రజాధనాన్ని వృథా చేసినట్టేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వేసవి సమీపిస్తున్న వేళ నీటి ఎద్దడి ముప్పు ముందున్న తరుణంలో ఈ బోరు మోటార్‌ను పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకురావడం అత్యవసరమని గ్రామస్తులు అంటున్నారు. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు, గ్రామ ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చగల సామర్థ్యం ఉన్న ఈ సదుపాయం ఇలాగే నిర్లక్ష్యానికి గురికావడం విచారకరమని పేర్కొంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బోరు మోటార్‌ను వెంటనే సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## మాజీ కౌన్సిలర్ షాకీర్‌పై తప్పుడు ఆరోపణలు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:

రాజకీయంగా ఎదుర్కోలేకనే 12వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎండి షాకీర్ పై తాజా కౌన్సిలర్ సుమయ్య తబస్సుమ్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని 12వ వార్డుకు చెందిన మహిళలు తెలిపారు. గురువారం షాకీర్ నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ ఎండి షాకీర్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమంగా, అన్యాయంగా ఆస్తులు కూడా పెట్టారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 20 సంవత్సరాలుగా వార్డుకు ఎనలేని సేవలు, అభివృద్ధి పనులు ఎండి షాకీర్ చేశారని ఆయన రాజకీయ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో హసీనా, జమీల ఉల్లాబాయి, షరావత్ శాంత, బనావత్ లక్ష్మి, సంగీత తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్

### మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేయడానికి మంథని మున్సిపల్ పాలకవర్గం వివిధ కార్యక్రమాలను తీసుకోవడం జరిగిందనీ మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ తెలిపారు. గురువారం మంథని మున్సిపల్ ప్రత్యేక సమావేశం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 6 నుంచి నిర్వహించే వివిధ కార్యక్రమాలలో భాగంగా 10 ప్రధాన అంశాలు తీసుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగాపారిశుద్యం, పన్నులు, నీటి సరఫరాపై ప్రత్యేక నిఘా వానాకాలానికి ముందే డ్రైనేజీలు, రోడ్లకు మరమ్మతులు చేపట్టే కార్యక్రమాన్ని తీసుకొని నట్లు ఆయన తెలిపారు. మార్చి 6 నుంచి నిర్వహించే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో



భాగంగా దోమల నివారణకు ఫాగింగ్ చేయుట, తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన, వాటర్ ట్యాంక్ లు శుభ్రం, బోర్ల మరమ్మతులు, నీటి యేద్దడి నివారణ చర్యలు చేపట్టడం, అంశములపైన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమము లో మున్సిపల్ కమిషనర్ మనోహర్ , వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రభుత్వ కార్యాచరణ కట్టుదిట్టంగా అమలు చేయాలి

### -నిరక్ష్యంగ్ల వహిస్తే చర్యలు తప్పవు -ఎంపీడీవో శైలజ రాణి

రామగిరి ప్రభాతవార్త:

గ్రామ అభివృద్ధిలో ప్రభుత్వ కార్యాచరణ కట్టు దిట్టంగా అమలు చేయాలనినిరక్ష్యంగ్ల వహిస్తే చర్యలు తప్పవని రామగిరి ఎంపీడీవో శైలజ రాణి అన్నారు. గురువారం రామగిరి మండలం లో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక ( 99 రోజుల ప్రోగ్రాం ) కు సంభందించి మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులతో గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శైలజ రాణి మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన 99 రోజుల ప్రభుత్వ కార్యాచరణ అమలుపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. దీన్ని గ్రామ స్థాయిలో కట్టు దిట్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు.రోజు వారీ చేసే పనులకు సంభందించిన షెడ్యూల్ ను మార్చి 6 నుండి తేది 16 వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పెండింగ్ లో ఉన్న పూర్తి ఫైల్ క్లియరెన్స్ చేయాలని ఆయా గ్రామ కార్యదర్శులపై ఉందని



అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలల పరిసరాలు పరిశుభ్రముగా ఉండేలా, స్క్రాప్, పనికి రాని వస్తువులు అమ్మి వేయాలనిఅలాగే గ్రామ పంచాయతీ పరిధిలో మార్చి 16 వరకు పారిశుధ్యం, వాటర్ ట్యాంక్ లు శుభ్రపరచడం, మరియు సేగ్రిగేషన్ షెడ్స్, డ్రైనేజీ ఎండ్ సోక్ పిట్స్ నిర్మాణాలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సమ్మిరెడ్డి, ఏ ఈ పిఆర్ వరలక్ష్మి, సూపరింటెండెంట్ దేవరకొండ ఉమేష్, ఈసీ మోనిక, మండలస్థాయి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

---

## ముత్తారంలో పది రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక కార్యక్రమాలు

ముత్తారం, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆదేశాల మేరకు ముత్తారం మండలంలో మార్చి 6 నుండి 15 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పది రోజుల ప్రత్యేక పారిశుధ్య, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సురేష్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మార్చి 6న గ్రామపంచాయతీ కార్యాలయాల శుభ్రత, 7న పాఠశాలలు, అంగన్‌వాడీలు, బస్టాండ్ల పరిసరాల క్లీనింగ్, 8న తడిపొడి చెత్త వేరు చేయడంపై అవగాహన, 9న ఈవేస్ట్ సేకరణ చేపడతారు. మార్చి 10న రోడ్ల శుభ్రత, బ్లీచింగ్ చల్లడం, 11న వాటర్ ట్యాంకుల క్లోరినేషన్, 12న వ్యర్థాల ఉత్పత్తిదారులతో సమావేశం, 13న డ్రై డే, ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మార్చి 14న నర్సరీల తయారీ, వీధి కుక్కల వ్యాక్సినేషన్ నిర్వహించి, చివరి రోజు మార్చి 15న పారిశుధ్య కార్మికులకు సన్మానం, పీపీఈ కిట్ల పంపిణీతో పాటు ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు. మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములై ఈ పది రోజుల ప్రణాళికను విజయవంతం చేయాలని ఎంపీడీఓ కోరారు.

## కల్వచర్లలో విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలంలోని కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో గురువారం రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శైలజా రామయ్యర్ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ఒర్రె స్వరూప సదయ్య ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. భవిష్యత్తుకు పునాది పదవ తరగతి అని ప్రతి విద్యార్థి శ్రద్ధ ఏకాగ్రతతో చదివి ఉత్తీర్ణులు కావాలన్నారూ. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోచం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల కృష్ణమూర్తి, వార్డు సభ్యులు గోనె రాము యాదవ్,బండ సంపత్,నాయకులు వీరవేణి రాజమోళి, కొలిపాక సత్తయ్య,వేము కనకయ్య, వేముల వెంకటేశ్వర్లు, జంగిలి తిరుపతి,ఆసం రాజు, మెట్టు ప్రభాకర్, కన్నూరి సంపత్, యాట సందీప్, ఆర్ల శ్రవణ్ కుమార్,కంది మహేష్,బూడిద రాజేందర్, గోట్టెముక్కల మల్లేష్, పోలుదాసరి మహేష్,జంగిలి సది, కొట్టే నాగరాజు,మామిడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత ఎక్స్‌రేకు విశేష స్పందన

రామగిరి ప్రభాతవార్త:



ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో లొంక కేసారంలో గురువారం నిర్వహించిన ఉచిత ఎక్స్ రే కు విశేష స్పందన లభించిందని గ్రామ సర్పంచ్ వీరగోని రమాదేవి శ్రీనివాస్ అన్నారు. రామగిరి మండలం లొంక కేసారం గ్రామంలో ఉచిత ఎక్స్ రే కార్యక్రమాన్ని సర్పంచ్ రమాదేవి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. దాదాపు 100 మంది ఎక్స్ రే తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రంగు వనిత రాజబాబు, పంచాయతీ కార్యదర్శి వెలిసోజి మహేందర్, వార్డ్ మెంబర్ బండి లక్ష్మి, ఏం ఎల్ హెచ్ పి డాక్టర్ ఎం దేవేందర్, ఏ. సీతారామయ్యా, పురుషోత్తం, రమేష్, ఆశ వర్కర్లు తార, తిరుమల, శారద పాల్గొన్నారు.

### ఉచిత ఎక్స్‌రే మిషన్ సదుపాయాన్ని వినియోగించుకోవాలి

సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు

**రామగిరి ప్రభాతవార్త:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ లో శుక్రవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత ఎక్స్ రే మిషన్ సదుపాయాన్ని గ్రామస్థులు వినియోగించుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు అన్నారు. వారానికి మించిన దగ్గు, జ్వరం, ఆకలి మందగించి ఉండటం , బరువు తక్కువ అయిన వారు, ఛాతీ లో నొప్పి, దమ్ము ఉన్న వారు, సిగరెట్, మందు తాగే వారు, షుగర్ ఉన్నవారు, 5 సంవత్సరాలు పైబడిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఎక్స్ రే తీయించుకోవాలన్న వారు ఆధార్ కార్డు, సెల్ నెంబర్ తీసుకుని శుక్రవారం ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో రావాలని కోరారు.



# మంథని వార్త

## మంథని మండల పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పరిశీలన

మంథని రూరల్ ప్రభాతవార్త ;



మంథని మండలంలోని పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను అంచనా వేయడానికి గురువారం జిల్లా రిసోర్స్ పర్సన్ల (ఏ ఏం ఓ టీం) ప్రత్యేక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆరెంద పాఠశాలల సముదాయం పరిధిలో మొత్తం 13 పాఠశాలలను బృందం సందర్శించింది. ఈ పర్యటనలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్లు ఎన్. రవి, దేవేందర్, ప్రభాకర్, కిరణ్, పుష్పలత పాల్గొన్నారు. వీరితో పాటు మండల విద్యాధికారి డి. లక్ష్మి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు నరసింహారావు, సురేష్ కుమార్, సీఆర్పీ టీ మల్లన్న కూడా పర్యటనలో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా తరగతి గది బోధనా పద్ధతులను పరిశీలించడం, ఉత్తమ బోధనా విధానాలను గుర్తించడం, విద్యార్థుల అభ్యసన స్థాయిలను అంచనా వేయడం ప్రధానంగా చేపట్టారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టుల్లో విద్యార్థులకు స్పాట్ అసెస్మెంట్లు నిర్వహించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధనా విధానాలు, 'మోడల్ రీడింగ్' ప్రక్రియ అమలు దాని ప్రభావాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన భవిష్యత్ శిక్షణలపై కూడా చర్చించారు. ఇక పాఠశాలల్లో గ్రంథాలయ వినియోగం, విద్యార్థులు వర్క్‌బుక్‌లు పాఠ్యపుస్తకాలను ఉపయోగిస్తున్న తీరు, పాఠశాలల మౌలిక వసతులపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహించారు.

## సర్పంచ్ భర్తపై చర్యలు తీసుకోవాలి

మంథని రూరల్ ప్రభాతవార్త ;



మంథని మండలం గద్దలపల్లి (ధర్మారం) గ్రామానికి చెందిన అడ్డూరి సంపత్ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త పంచాయతీ పెట్టి 2వేల రూపాయలను అక్రమంగా వసూలు చేసి క్షమాపణ చెప్పించి తనను అవమాననికి గురి చేసిన అతని పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసినందుకు చదువుకున్న వ్యక్తికి ఓటు వేయాలని గ్రామములో ప్రచారం చేసినందుకు కక్ష కట్టి తనను ఊరు ప్రజల ముందుకు పిలిపించి తనను తన చదువు గురించి అవమానపరచడమే గాక విద్యను కూడా వెటకారం చేసి మాట్లాడినట్టు ఆరోపించారు.నన్ను క్షమాపణ చెప్పించి రూ.2000 లను అక్రమంగా జరిమానను విధించి నా యొక్క కిరాణా షాపును తొలగించాలని బెదిరిస్తున్నాడని ఆయన ఆరోపించారు. గ్రామంలో ఉన్న సర్పంచ్ గ్రామ సమస్యలను పరిష్కరించాల్సింది పోయి గ్రామంలో వ్యక్తిగత సమస్యలను ప్రోత్సహిస్తూ పంచాయతీలకు కారణమవుతున్నాడు. గ్రామంలో గుడుంబా బెల్ట్ షాపుల్లో మద్యం విచ్చలవిడిగా ఎరులై పారుతుంది.యువకులు మద్యానికి, మత్తుకు బానిసై రోడ్ల మీద తిరుగుతున్నారు. ప్రభుత్వ పాఠశాలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సర్పంచ్ వీటిపై దృష్టి పెట్టి గ్రామ అభివృద్ధికి సహకరించాల్సిందిగా కోరారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవం,డోలోత్సవం

### కోనేరులో కిక్కిరిసిన భక్తులు

**ధర్మపురి,ప్రభాతవార్త:**

గత వారం రోజుల నుండి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తెప్పోత్సవం,డోలోత్సవ కార్యక్రమాన్ని సాయంత్రం వేళలో బ్రహ్మ పుష్కరిణి లో వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో దేవాలయంలో అర్చకులు,వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయంలో ఏర్పాటు చేసిన పల్లకిపై ఆశీనులను చేసి పూలమాలలతో అలంకరించారు. అనంతరం మంగళ వాయిద్యాలతో ఆలయం నుండి కోనేరు వరకు ఊరేగింపుగా స్వామివారిని తీసుకువచ్చారు. తెప్పోత్సవంలో భాగంగా హంస వాహనంపై స్వామివారు కోనేరులో ఐదు ప్రదక్షిణలు చేయగా భక్తులు స్వామి వారి వెంట వెళ్తూ బుకాగులాలు చల్లి దర్శించుకున్నారు. అనంతరం డోలోత్సవంలో భాగంగా కోనేరు మండపం పైన గల ఊయలపై స్వామివారిని ఆశీనులను చేయగా,అర్చకులు, వేదపండితులు స్వామి వారికి మరోసారి ప్రత్యేక పూజలు



నిర్వహించారు.తదుపరి భక్తులు క్యూలైన్ల ద్వారా వెళ్తూ,మండపం పైన ఉన్న వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల దర్శనం అనంతరం స్వామివారు ఊరేగింపుగా దేవాలయానికి వెళ్ళారు. సాయంత్రం నుండి రాత్రి వరకు కోనేరులో భక్తుల సందడి కనిపించింది. స్థానిక సీఐ స్థానిక సి ఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి త్ర, దేవస్థానం పాలకమండలి సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా వేం నరేందర్ రెడ్డిని ప్రకటించిన సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బిఫాం అందజేత ప్రక్రియలో ఎమ్మెల్యే పాల్గొని, తన ఆత్మీయ సోదరుడు నరేందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు ఇతర సహచర శాసనసభ్యులతో కలిసి రాజ్యసభ అభ్యర్థిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ జిల్లాల నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ కు కొత్త ప్రధాన కార్యనిర్వాహణ అధికారి బాధ్యతలు స్వీకారం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్‌కు కొత్త ప్రధాన కార్యనిర్వాహణ అధికారి గా సంజీవ్ గులాటిబుధవారం నుండి బాధ్యతలు స్వీకరించారు.ఎన్ఎఫ్ఎల్‌లో 35 సంవత్సరాల సుదీర్ఘ సేవా అనుభవం కలిగిన ఆయన యాంత్రిక ఇంజినీరింగ్‌లో నైపుణ్యం సాధించారు. ఎరువుల కర్మాగారాల నిర్వహణ, సంరక్షణ మరియు ప్రాజెక్టుల అమలు రంగాల్లో విశేష అనుభవాన్ని సంపాదించారు.ఆయన నాయకత్వంలో రామగుండం ఎరువుల సంస్థ కార్యకలాపాల్లో మరింత సమర్థత, సాంకేతిక అభివృద్ధి మరియు నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యం లభించనుంది. సంస్థను ఉన్నత ప్రమాణాల వైపు దారితీసే దిశగా చర్యలు వేగవంతం కానున్నాయి.

## 17న ఉచిత కంటి శిబిరం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



వాసవి సేవా కార్యక్రమాల భాగంగా గోదావరిఖని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించనున్నారు. డిస్ట్రిక్ట్ 320జి, రీజియన్-9, జోన్-2 పరిధిలో 2025-26 సేవా సంవత్సరానికి గాను ఈ శిబిరాన్ని మార్చి 17న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.రేకుర్తి డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఉదార నేత్ర వైద్యశాల సౌజన్యంతో ఈ శిబిరం జరగనుంది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎన్‌టీపీసీ సాయి సేవా సమితి ప్రాంగణంలో కంటి పరీక్షలు నిర్వహిస్తారు. కంటి చూపులో లోపాలు ఉన్నవారిని నిపుణులైన వైద్యులు పరీక్షి స్తారు. పరీక్షల్లో ముత్యబిందు (శుక్లాలు) గుర్తించిన రోగులను అదే రోజు నిర్వాహకుల ప్రత్యేక బస్సులో రేకుర్తి ఆసుపత్రికి తరలించి ఉచితంగా శస్త్రచికిత్స చేయించి తిరిగి తీసుకువస్తారు.శిబిరానికి హాజరయ్యే వారు తప్పనిసరిగా తెల్ల రేషన్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురా వాలని సూచించారు. అలాగే ప్లేటు, గ్లాసు, దుప్పటి వెంట తెచ్చుకోవాలని పేర్కొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రేపటి నుండి స్పెషలిస్ట్ వైద్య సేవలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గైనకాలజీ, పీడియాట్రిక్, ఆర్థోపెడిక్, ఆప్తల్మాలజీ, జనరల్ మెడిసిన్, డెంటల్ వంటి స్పెషలిస్ట్ ఆరోగ్య సేవలు అందుబాటులోకి రానున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈ కార్యక్రమం మార్చి 6న రాఘవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు రంగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల, గర్రెపల్లి గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు సేవలు అందించేలా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య శిబిరాల షెడ్యూల్ ప్రకారం మార్చి 6న రాఘవాపూర్, 7న ఓదెల, అడ్డగుంటపల్లి, 9న అల్లూరు, పుట్నూర్, 10న జనగాం, 5 ఇంక్లైన్, 11న రాగినేడు, లక్షీ మ్రపూర్, 12న పెద్దపల్లి, రామగుండం, 13న పట్టణ రామగుండం, శ్రీరాంపూర్, 14న అంతర్గాం, 16న బసంత్‌నగర్, 17న బేగంపేట్, 18న ఎలిగేడు, 20న గద్దలపల్లి, 23న గర్రెపల్లి, 24న జూలపల్లి, 25న కమాన్‌పూర్, 26న కొలనూర్, 28న కూనారం, 30న మేడారం, 31న ముత్తారం కేంద్రాల్లో స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారని వివరించారు. ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ వైద్య అధికారులతో సమావేశమై కార్యక్రమ విజయవంతానికి దిశానిర్దేశం చేశారు.

## బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గురువారం పెండింగ్ సిఎంఆర్ రైస్ బకాయిలపై డిసిపి రాం రెడ్డి, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనేకసార్లు గడువు ఇచ్చినప్పటికీ లక్ష్యం మేరకు బియ్యం ఇవ్వని మిల్లర్లు తమకు విధించిన జరిమానా రుసుమును శనివారం నాటికి చెల్లించాలని, లేనిపక్షంలో క్రిమినల్ కేసులతో పాటు బ్లాక్ లిస్టులో పెడతామని స్పష్టం చేశారు. ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి రికార్డుల్లో ఉన్న ధాన్యం మిల్లుల్లో కనిపించడం లేదని, డిఫాల్టర్లుగా ఉన్న యజమానులు, డైరెక్టర్లు, లీజుదారులు, వారి కుటుంబ సభ్యుల ఆస్తుల లావాదేవీలు జరగకుండా కట్టడి చేస్తామని కలెక్టర్ తెలిపారు. డిసిపి రాం రెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లర్లు డిఫాల్టర్లుగా మారితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, అటువంటి పరిస్థితి తెచ్చుకోకుండా బకాయిలు సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఎసిపి రమేష్, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## గొల్లపల్లిలో గ్రామసభ నిర్వహణ

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



గొల్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు.గ్రామసభలో యాదవ సంఘం వీధిలో ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. అలాగే చైతన్యనగర్ కాలనీలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు.రానున్న ఆర్థిక సంవత్సరంలో గ్రామంలోని ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, నూతన గృహ పర్మిషన్ రుసుములు పెంచాలని గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రతిపాదించారు. అయితే వ్యాపారస్తులు, ప్రజలపై భారం పడకుండా ఫీజులను నిర్ణయించాలని వ్యాపారులు, ప్రజలు సూచించారు. వ్యాపారస్తుల,ప్రజల సూచనలను పరిగణలోకి తీసుకొని ప్రజాసమక్షంలోనే ట్రేడ్ లైసెన్స్ ల ఫీజులు, గృహ నిర్మాణ పర్మిషన్ రుసుములు నిర్ణయించారు. అదేవిధంగా బస్టాండ్ ప్రాంతంలో ఉన్న శౌచాలయం నిర్మాణం చేసి వాడుకలో లేకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, దానికి తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని పలు సమస్యలను కూడా ప్రజలు సభలో ప్రస్తావించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీర్ఘకాలంగా ఉన్న యాదవ సంఘం కాలనీ, చర్చి వాడలలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. అలాగే ప్రయాణికులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బస్టాండ్ శౌచాలయానికి నీటి సౌకర్యం కల్పించి మరమ్మత్తులు చేపట్టిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి, గ్రామ కార్యదర్శి రాజిరెడ్డి, వార్డు సభ్యులు,అంగన్వాడి టీచర్లు ,ఆశా వర్కర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాంపు నిర్వహణ

**ఎండపల్లి ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లో వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య శాఖ అధికారి ఆదేశాల మేరకు మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబారిపేటలో 06/03/2026 శుక్రవారం రోజున స్పెషలిస్ట్ డాక్టర్లచే క్యాంపు నిర్వహించబడును. ఈ కార్యక్రమం ఉదయం 9:30 గంటల నుండి నిర్వహించబడును, డాక్టర్ లవన్ కుమార్ ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ డాక్టర్లు జనరల్ మెడిసిన్, జినెకలజీ స్పెషలిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట,డెంటల్ స్పెషలిస్ట్, ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్, ఒప్తాల్మలోజిస్ట్ స్పెషలిస్ట్,డాక్టర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటారు . ఎండపల్లి మండలం గ్రామ ప్రజలందరూ, స్వశక్తి సంఘాల గ్రూపులు, మహిళలు, వృద్ధులు, పిల్లలు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

## మల్లేపల్లి గ్రామ రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు

**మంథని రూరల్ ప్రభాతవార్త :**

మంథని మండలం మల్లేపల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామంలో రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మల్లేపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో రోడ్ల అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేయడం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ నిధులతో గ్రామంలోని పలు వీధుల్లో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు రాకపోకలకు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

# సికింద్రాబాద్.. బలార్షా సెక్షన్‌ల మధ్య తప్పిన పెనుముప్పు..

- విరిగిన హిసార్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజన్ చక్రం
- ఐదు గంటలపాటు ఆగిపోయిన రైలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:







సికింద్రాబాద్-బలార్షా సెక్షన్‌ల మధ్య గురువారం రాత్రి సికింద్రాబాద్ నుండి హిసార్‌కు బయలుదేరిన హిసార్ ఎక్స్‌ప్రెస్ 22737 నంబర్ ఖాజీపేట జంక్షన్ దాటిన 30నిమిషాలకే ఉప్పల్-జమ్మికుంట రైల్వేస్టేషన్‌ల మధ్య రాత్రి 2.45నిమిషాలకు మడిపల్లి 18వ నెంబర్ మైలురాయి వద్ద రైల్వే సిబ్బంది అలర్ట్ చేయడంతో రైలు ఇంజన్ డ్రైవర్ ఒక్కసారిగా పట్టాలపై నడుస్తున్న రైలు శబ్దాలను గమనించి బ్రేకులు వేస్తూ వచ్చాడు. హిసార్ ఎక్స్‌ప్రెస్ రైలు బండి ఇంజన్‌కు ఉన్న చక్రాలలో ఒక చక్రం విరిగిపోవడంతో పెనుప్రమాదం తప్పింది. అప్పటికే జరిగిన సంఘటనను జమ్మికుంట రైల్వేస్టేషన్ మేనేజర్ శుబోద్ యాదవ్ సికింద్రాబాద్-ఖాజీపేట రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. రెండు గంటల పాటు అప్‌లైన్‌లో నిలిచిన రైలుబండి 26బోగీలను ఖాజీపేట్ నుండి వచ్చిన మరో రైలు ఇంజన్ వెనక్కి ఉప్పల్ వరకు రిటర్న్ తీసుకెళ్లింది. స్టేషన్‌లో ఆ ఇంజన్ వదిలిపెట్టి ఉప్పల్ నుండి లుఫ్‌లైన్‌లో మరో ఇంజన్ వచ్చి జమ్మికుంట స్టేషన్ మీదుగా హిసార్‌కు రైలుబండిని పంపించారు. రాత్రి 2.45నిమిషాల ప్రాంతంలో సికింద్రాబాద్ నుండి హజ్రత్ నిజామొద్దిన్ వెళ్తున్న దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ ఉప్పల్ రైల్వేస్టేషన్‌లో ఐదు గంటల పాటు నిలిపివేసారు. సంఘటన జరిగిన మడిపల్లి 18వ నెంబర్ మైలురాయి వద్దకు ఇంజన్ చక్రం విరిగిన ప్రదేశానికి హుటాహుటిన ఖాజీపేట రైల్వే జంక్షన్ నుండి ఇంజనీరింగ్ టెక్నికల్ సిబ్బంది హుటాహుటిన తరలివచ్చి రెండు గంటల పాటు ఇంజన్‌కు చక్రాలు మరమ్మత్తులు చేసి ప్రమాదస్థలి నుండి ఖాజీపేట జంక్షన్‌కు చెడిపోయిన ఇంజన్‌ను తరలించారు. రైలు ఇంజన్ మొదటి శ్రేణి డ్రైవర్ మడిపల్లి బ్రిడ్జి వద్ద ఉన్న రైల్వే లైన్‌మెన్ సిబ్బంది శబ్దాన్ని గుర్తించకపోతే పెనుప్రమాదం జరిగుండేది. ఈ రైలు ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకపోవడంతో రైల్వే ఉన్నతాధికారులు హిసార్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న వందలాది మంది ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ప్రమాద సంఘటన వల్ల ఉప్పల్-జమ్మికుంట రైల్వేస్టేషన్‌ల మధ్య ఐదు గంటల పాటు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇటీవలనే బలార్షా-ఖాజీపేట సెక్షన్‌ల మధ్య మూడో రైల్వేలైన్ పనులు పూర్తయినవి. ఇంజన్ రైలుబండి చక్రం పటిష్టమైన ఉక్కుతో తయారైన చక్రం అయినప్పటికి చక్రం విరిగిపోవడానికి గల కారణాలు రైల్వే టెక్నికల్ సిబ్బంది పరిశీలిస్తున్నారు. జరిగిన ప్రమాదంపై సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ జనరల్ మేనేజర్ డిఆర్ఎంలకు నివేదిక సమర్పిస్తామని రైల్వే అధికారులు వెల్లడించారు.

# ప్రైవేట్ ఆసుపత్రులను నిరంతరం తనిఖీ చేయాలి

■ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్2010 ప్రకారం'డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ' సమావేశం కలెక్టర్ కోయ శ్రీహర్ష అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా ఆసుపత్రుల్లోని ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల (అగ్నిమాపక పరికరాల) గ్యాస్ వ్యాలిడిటీ ముగిస్తే, వెంటనే రీఫిల్లింగ్ చేయించుకునేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన 11 దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, ఏసిపి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్, ఐఎంఏ సెక్రెటరీ డాక్టర్ ప్రణీత్ పాల్గొన్నారు.

# సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

- గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :





ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డు లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని సూచించారు. హౌసింగ్, మున్సిపల్ అధికారులు ఇండ్ల నిర్మాణాల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనలో హౌసింగ్ పీడీ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్,!!మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు. ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. ఈ తనిఖీలలో తహసీల్దార్ మహేష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ స్పందించాలి

నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించి కేంద్రీయ విద్యాలయానికి 10 ఎకరాల భూమి కేటాయించేలా తీవ్ర ప్రయత్నం చేయాలని నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారుజగిత్యాల నియోజకవర్గ కార్యాలయం "కమల నిలయంలో"గురువారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి తో కలిసి మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బోగ శ్రావణి పాల్గొన్నారుఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ...నవోదయ స్కూల్ అకాడమీక్ స్టార్ట్ అయిందో సాకర్ గేమ్స్ కి వెళ్లడం జరిగింది అన్నారు చలిగల్ వాలంత రీ లో భూమి పరిశీలించడం జరిగిందని అన్నారుభూమి నేషనల్ హైవే రోడ్డుకు ఉన్నది కాబట్టిసీఎం రేవంత్ రెడ్డి తో భూమికటాయించాలని మాట్లాడినానని ఎమ్మెల్యే చొరవ తీసుకుంటే పూర్తి అయితది అన్నారుకోరుట్ల, నిజామాబాద్ అయింది. జగిత్యాల కు అవుతాలేదు మర్మం ఎంతో అర్థం కావడం లేదని అన్నారు2024 డిసెంబర్ లో 2. 5 నుంచి 5 ఎకరాలు ప్రపోజ్ చేసినం అని పేర్కొన్నారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ట్రైనింగ్ ఎట్లుండేది అంటే డాక్టర్ చదివినోదు డాక్టర్ చెయ్యాలి. మాకూ రాజకీయాలు నేరపొద్దు అన్నారు.కేంద్రీయ విద్యాలయం కు 10 ఎకరాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదు తెలియ డం లేదు అన్నారు అక్టోబర్ 1 2025 రోజు నవోదయ విద్యాలయాలు సాంక్షన్ అయింది అన్నారుఎమ్మెల్యే కు ఇంట్రెస్ట్ లేదు. ఆయన పొలాలు క్రాషర్ లు ఉన్నాయి అక్కడ కేంద్రీయ విద్యాలయం పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని పేర్కొన్నారు అప్పటి ముఖ్యమంత్రి నన్ను మేనేజ్ చెయ్యలేదు. వీళ్ళు ఒక లెక్కన నన్ను చేసే అంత ధైర్యం ఎవరికి ఉన్నది అన్నారుఉత్తమ్ కుమార్ రెడ్డి ఒప్పుకుంటా లేదు అంటున్నవ్.. నీవు మొదలు భూమి గురించి అడుగు అని పేర్కొన్నారురాజకీయము వ్యాపారం అయింది వీళ్లకు. చిల్లర కథలు చేస్తున్నారు అసలు కాదు అన్నారుఇష్యూ చేద్దామని ఓ బ్యాచ్ ని పంపింద్రు. నా డ్రైవర్ కూడా భయపడడు వీళ్ళ లెక్కెంత అన్నారునీకూ ఓ పిలగాడు నచ్చితే నీ పార్టీలో జాయిన్ చేస్కో. కోవర్ట్ రాజకీయాలు నడవవు. ఎక్కడిదక్కడ కోసేస్తా అన్నారుకోవర్థుల వల్లనే తెలంగాణ లో ప్రభుత్వం వస్తలేదు వేరే పని పట్టాలి అన్నారుమేము సదువుకోలేదా నీ సిఎం అనుకున్నావా కాదు అన్ని నాకు తెలుసు అని పేర్కొన్నారుశ్రావణి రాజీనామా చెసి బిజెపి లోకి వచ్చింది. మహిళను చూసి నేర్చుకో నీవు ఏ పార్టీ నీకైతే లేదని అన్నామేము పుట్టిందే గ్రూప్ పాలిటిక్స్ లలో.. పుట్టిన నుంచి చూస్తున్న అన్నారు.నేను ఉన్నప్పుడు వచ్చి రాళ్లు వెయ్ నా సత్తా ఏమిటో చూపెడతాసస్పెండ్ అయినా వాళ్ళను 6 ఏళ్ల తర్వాత ఆలోచన చేస్తాం అన్నారు.నాకు ఇవాళ చాలా ఉత్సాహంగా ఉంది. జగిత్యాల కు మరింత ఎక్కువగా వస్తా అన్నారు చల్ గల్ లో 8 ఎకరాలకు పెంచండి. ఉత్తమం కుమార్ ఒప్పుకోవడం లేదంటే కుదరదు వరం రోజుల్లో సంక్షన్ చేయండి అన్నారు.స్కూల్ వస్తే మరింత డిమాండ్ పెరుగుతుంది. రాకపోకలు పెరుగుతాయి అన్నారు.నిజాయితీ గా రాజకీయాలు చెయ్యడం నేర్చుకోండి మీ చిల్లర రాజకీయాలు చేయవద్దు అన్నారుఫ్యూచర్ లో బీజేపీ లో చేరే ఆలోచన కూడా ఉంది అతనికి అన్నారు జాయిన్ అయితే సంతోషం కాకపోతే ఇంకా సంతోషం అన్నారునల్లికుట్ల వ్యవహారం చేయకండి మంచి రాజకీయాలు చేయండి అన్నారుయుద్ధ వాతావరణం గురించి తెలిసిందే అన్నారు అక్కడ మీ ప్రభుత్వం ఏది చెప్తే అది పాటించండి అన్నారు. హెల్ప్ లైన్ సెంటర్ పెట్టినం అవసరం ఉన్నవారు ఉపయోగించుకోవాలన్నారు. ఇండియన్ పీపుల ఫోరం టోల్ ఫ్రీ పెట్టినం ఉపయోగించుకోవాలన్నారుఇతర దేశాలలో ఇబ్బంది ఉంటే కాల్ చేయండి అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు,జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జగిత్యాల పట్టణ కౌన్సిలర్లు వేముల శ్రీనివాస్,నిమ్మల నాగరాజు,సిరిపురం శ్రీలత శ్రీనివాస్, డాక్టర్ అనుపు రావు మరియు జగిత్యాల పట్టణ,జిల్లా పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నృసింహుడి దక్షిణ దిగ్యాత్ర

## పోలీస్ స్టేషన్ లో స్వామివారికి పూజ



**ధర్మపురి, ప్రభాతవార్త.**ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దక్షిణ దిగ్యాత్ర కార్యక్రమాన్ని వైభవ నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామివారి ఉఛ్చామూర్తులను పల్లకిపై ఆశీనులను చేసి పూలమాలలతో అలంకరించారు. అనంతరం దేవాలయం నుండి దక్షిణ దిగ్యాత్ర లో భాగంగా మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా పోలీస్ స్టేషన్ కు వెళ్ళగా,జగిత్యాల డి ఎస్ పి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు,సిబ్బంది స్వామివారిని ఘనంగా పోలీస్ స్టేషన్ లోకి ఆహ్వానించారు. అంతకుముందే పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై స్వామివారిని ఆశీనులను చేయగా వేద పండితులు, అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు పోలీస్ స్టేషన్ కు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం తిరిగి స్వామివారిని ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి, దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్, ధర్మపురి,మల్యాల సిఐలు రాం నర్సింహారెడ్డి, రవి, స్థానిక ఎస్సైలు మహేష్,రవీందర్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, వివిధ మండలాలకు చెందిన ఎస్ఐలు, దేవస్థానం పాలకమండలి సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు.

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** మెట్పల్లి పట్టణంలోని శ్రీ గణేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గంగాదేవి అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, మిట్టపల్లి రాము లను వుయ్యాలా సుకుమార్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ( గోడిశెల సృజన్, ముత్యం పేట్ ) సభ్యుడు, సంప్రదించగా శాశ్వత రక్తదాత, ఆత్మకూరు గ్రామానికి చెందిన పుర్రె లక్ష్మీ నర్సయ్య (ఘని) కి సమాచారం తెలుపగా లక్ష్మీ నర్సయ్య వెంటనే స్పందించి గురువారం మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. 15 రోజుల క్రితం లక్ష్మీ నర్సయ్య (ఘని) ఎవరికైనా బి పాజిటివ్ రక్తం అవసరం ఉంటే సమాచారం అందించాలని కోరగా గురువారం రోజున వారికి సమాచారం అందించిన వెంటనే లక్ష్మీ నర్సయ్య అత్యవసర సమయంలో రక్తం అవసరం, అని ఫోన్ చెయ్యగానే వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో 22వ సారి రక్తదానం చేసిన లక్ష్మీ నర్సయ్య బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, రాము, వుయ్యాలా సుకుమార్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, శ్రీరామ్ ఫైనాన్స్ సిబ్బంది, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.




## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని గురువారం జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్ పరిశీలించారు. పిల్లలకు సమయానికి భోజనం, ప్రతిరోజు గుడ్లు ఇవ్వాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లల రిజిస్టర్‌లు పరిశీలించారు. అనంతరం పిల్లల ఎత్తు, బరువును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడి టీచర్ గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయ కాలనీ వద్ద బస్సులు ఆపాలని డిమాండ్..

### కాలనీవాసులకు ఇబ్బందిగా మారిన పస్రా చౌరస్తా ప్రయాణం

### పసర నాగారం సర్పంచ్ బస్సులు ఆగే విధంగా చర్యలు చేపట్టాలి.,

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పస్రా గ్రామపంచాయతీ పరిధిలోని అభ్యుదయ కాలనీ వద్ద అన్ని రకాల బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. గురువారం అభ్యుదయ కాలనీ ప్రజలు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం పస్రా చౌరస్తా వద్దనే బస్సులు ఆగుతుండటంతో కాలనీవాసులు అక్కడికి వెళ్లి బస్సులు ఎక్కి దిగాల్సి వస్తోందని తెలిపారు. దీంతో ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అభ్యుదయ కాలనీలో జనాభా ఎక్కువగా ఉండటంతో కాలనీ వద్ద బస్సులు ఆగితే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామ సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులు స్పందించి అభ్యుదయ కాలనీ దగ్గర బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# అయ్యప్ప స్వామి అలయవార్షిక ఉత్సవం

**వేదమంత్రోత్సరణ మధ్య సాగిన యజ్ఞం**

**అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు**

**ములవిరాల్, అలయ శిఖరాలకు సుగంధ దవ్యాలతో అభిషేకం**

**అష్టదిక్పాలకులకు బలిహరణ మహోత్సవం**

**యజ్ఞం పూర్ణాహుతి, భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం**





**మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :** మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ 30వ వార్షిక ఉత్సవాలు కనుల పండగ జరిగాయి. గురువారం ఆలయ వ్యవస్థాపకులు , కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విధ్యసాగర్ రావుసరోజమ్మ దంపతుల అధ్వర్యంలో 1996 సవత్సరం లో కల్వకుంట్ల పాపారావుసత్తమ్మల జ్ఞాపకార్థం నిర్మించిన దేవాలయం అయ్యప్ప స్వామి ఆలయం. ఈ ఆలయం నిర్మించి 30 సంవత్సరాలు కావడంతో ప్రతి సంవత్సరం హోలీ సమయం లో ఉత్సవాలు నిర్వ హిస్తారు. అలయం లో యజ్ఞ అర్చకులు నారబట్ల హరిప్రసాద్ శర్మల కరకములచే అలయం లో ములవిరాల్ లకు పంచామృత అబిషేకాలు నిర్వహించి,108 పాదులతో అలయం లో ఉత్సవ మూర్తులు గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప స్వామి, పంచముఖ అంజనేయస్వామి వారి విగ్రహాలకు అభిషేకం నిర్వహించారు. అనతరం యజ్ఞం కార్యక్రమం నిర్వహించి, అష్టదిక్కుల్లో బలిహరణ కార్యక్రమం బజాబజంత్రిలతో నిర్వహించారు. సుగంద ద్రవయ్యలతో అలయ గోపురం కు అభిషేకం చేసి, యజ్ఞ పుర్ణహృతి చేశారు. అనతరం స్వామి వారికీ ప్రత్యేక హారతులు ఇచ్చి , భక్తులకు తిర్థప్రసాదలు అందచేశారు. ఉదయం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టరు కల్వకుంట్ల సంజయ్ అలయం లో ప్రత్యేక పుజలను నిర్వహించారు. అలయం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు గంగుల వివేక్, అలయకమిటీ అధ్యక్షుడు దోమ్మటి ప్రవిణ్, ఉపధ్యక్షుడు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి, గురుస్వాములు మంత్రి అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్, అవుట్ల లక్మణ్, శరత్రావు, చింతలవకుమర్, చిలమంతుల శివ కుమార్ ,అరె రమేష్, బండారి వెంకటరమణ, కోట కిరణ్, అర్చకులు అశోక్ శర్మ, శుక్ల సాగర్ శర్మ, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**





**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ఇందిరమ్మ లబ్ధిదారులు వారికి మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పెల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని ఆయన సమీక్షించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణానికి ఉపయోగిస్తున్న ఇటుకలు, ఇసుక, సిమెంట్ వంటి సామగ్రి ధరలు, వాటి నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించాలని సూచించారు. నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రభుత్వ నిధులు కూడా త్వరగా విడుదల అవుతాయని, అందువల్ల లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కూడా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ అధికారి పీడీ ప్రసాద్, తహశీల్దార్ నీత, ఎంపీడీవో సురేష్, సర్పంచ్ గూడూరు తిరుపతి, పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ వార్డు సభ్యుడు స్వామి పుట్టినరోజు వేడుకలు

**చిట్యాల రూరల్, మార్చి 05, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు హెచ్చు స్వామి పుట్టినరోజు వేడుకలు గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, పూల మొక్కతో పాటు హెల్మెట్‌ను బహుకరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మహిళా సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఆవుల మాధవి, సామాజిక కార్యకర్త పొలిమేర దశరథ, నాయకులు పొలిమేర శంకర్, గంధం రవి పాల్గొన్నారు.

## ఘనంగా ఆవుల సుందరయ్య జన్మదిన వేడుకలు

**చిట్యాల రూరల్, మార్చి 05, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ జన్మదిన వేడుకలను 9వ వార్డులో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు కాలనీవాసులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, కేకు కోయించి, మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవలో, గ్రామాభివృద్ధిలో చురుకుగా ఉంటూ, మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పలువురు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

